RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:84 THURSDAY , SEPTEMBER 03 , 2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :84 గురువారం, సెప్టెంబర్ 03, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఇన్వెస్ట్ తెలంగాణ 2026 డిఫెన్స్ ఎక్స్‌పోకు రాజ్‌నాథ్ సహకారం కోరిన రేవంత్ రెడ్డి

అంతర్జాతీయ స్థాయిలో రక్షణ ఎక్స్‌పో
సూర్యకిరణ్, సారంగ్ బృందాల ప్రదర్శనకు విజ్ఞప్తి
DRDO, రక్షణ రంగ సంస్థలకు ఆహ్వానం
ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాలు
దేవరకద్రలో DRDL ప్రాజెక్టుకు 416 ఎకరాలు





## అయోధ్య రామ మందిరం ట్రస్ట్‌కు తొలి CEOగా జితేంద్ర మిశ్ర.. ఇంతకీ ఆయన ఎవరు?

తెలంగాణ పత్రిక ప్రతినిధి : అయోధ్య రామ మందిరం నిర్వహణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు తొలి పూర్తికాల ప్రధాన కార్యనిర్వహణ అధికారి గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్ర నియమితులయ్యారు. ట్రస్ట్ సమావేశంలో ఆయన పేరుకు ఆమోదం లభించింది.అయోధ్య రామ మందిరం నిర్వహణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు తొలి పూర్తికాల ప్రధాన కార్యనిర్వహణ మిగతా2లో

## తెలుగు రాష్ట్రాల్లో మండిపోతున్న ఉల్లిపాయల ధరలు



### ఒకేసారి డబుల్.. ప్రస్తుతం కిలో ఎంతంటే..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఒకవైపు చక్కెర ధరలు పెరుగుతుండగా.. మరోవైపు సామాన్యులపై మరో భారం పడింది. ఉల్లిపాయల ధరలు గత కొద్ది రోజులుగా ఘాటెక్కుతున్నాయి. కోయకుండానే ఉల్లి కన్నీళ్లు తెప్పిస్తోంది. కొద్ది రోజుల క్రితం కిలో ఉల్లి రూ.20గా ఉండగా.. ఇప్పుడు ఏకంగా డబుల్ అయింది. సామాన్యులకు బ్యాడ్‌న్యూస్. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. కూరగాయలతో పాటు సరుకుల ధరలు పెరుగుతుండటంతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. రోజువారీ కూలీ మిగతా2లో



## ఇలాక్కూడా చేస్తారా! ఇన్‌స్టా రీల్స్ చూసి దొంగనోట్ల తయారీ ముగ్గురు అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: శంషాబాద్‌లో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రూ. 2.91 లక్షల నకిలీ నోట్లతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నకిలీ నోట్లను తయారు చేసినట్లు విచారణలో తేలింది. సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌పై చర్యలుంటాయని పోలీసులు హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠా గుట్టును మిగతా2లో

## యూరియా బుకింగ్ కోసం కొత్త యాప్..




తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. యూరియా బుకింగ్ కోసం కొత్త యాప్ తీసుకొచ్చింది. పాత యాప్ స్థానంలో కొత్త యాప్ రూపొందించింది. సెప్టెంబర్ 1 నుంచి కొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది. దీంతో రైతులు ఇక నుంచి ఈ యాప్ ఉపయోగించాల్సి ఉంటుంది. తెలంగాణలోని రైతులకు

## హైదరాబాద్ ట్రాఫిక్‌కు చెక్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలకు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి కీలక పరిష్కారంగా మారనుంది. ఎస్ఆర్‌డీపీ కింద రూ.620 కోట్లతో 3.32 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లతో నిర్మించిన ఈ వంతెన చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు విస్తరించింది. హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలకు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి కీలక పరిష్కారంగా మారనుంది. ఎస్ఆర్‌డీపీ కింద రూ.620 కోట్లతో 3.32 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లతో నిర్మించిన ఈ వంతెన చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు విస్తరించింది మిగతా2లో



## చదివింది 10 పెద్ద డాక్టర్లలా ఫోజులు

### హైదరాబాద్‌లో 10 మంది ఫేక్‌గాళ్లు అరెస్ట్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లో నకిలీ వైద్యులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే క్లినిక్‌లు నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందిస్తున్న 10 మందిని అరెస్ట్ చేశారు. పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి మందులు, సెలైన్ బాటిళ్లు, మిగతా2లో







## కేసీఆర్ రాజీనామా చేస్తే.. రేవంత్ రెడ్డి తట్టుకుంటారా? కేటీఆర్ చురకలు..

తెలంగాణ పత్రిక హైదరాబాద్: హైదరాబాద్ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి పిలుపునివ్వడంపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కేసీఆర్ లేకపోతే రేవంత్ రెడ్డికి అసలు ముఖ్యమంత్రి సీటు వచ్చేదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజీనామాలు కొత్త కాదని, గతంలో ఆయన మిగతా12లో

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం

### ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి
- రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

తెలంగాణ పత్రిక : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం 12లో




## ఐఐటీ విద్యార్థులకు 100 స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని హిమంత బిశ్వ శర్మ నిర్ణయం



తెలంగాణ పత్రిక :ఐఐటీ గువాహటికి చెందిన 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు అసోం ప్రభుత్వం తరఫున ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు అందించాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐఐటీ గువాహటి 33వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ఈ స్కాలర్‌షిప్ పథకానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను తక్షణమే మిగతా12లో

- ఐఐటీ గువాహటి 33వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హిమంత బిశ్వ శర్మ
- జీవితం అంటే పరుగుపందెం కాదని వ్యాఖ్య
- చదువుతో పాటు వ్యక్తిగత సమతుల్యతను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచన

# ఇన్వెస్ట్ తెలంగాణ 2026 డిఫెన్స్ ఎక్స్‌పోకు రాజ్‌నాథ్ సహకారం కోరిన రేవంత్ రెడ్డి..

తెలంగాణలో పెట్టుబడు లను ఆకర్షించేందుకు 2026లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, డిఫెన్స్ ఎక్స్‌పోకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ ఎక్స్‌పో ఏర్పాట్లు, డీఆర్‌డీఓ భాగస్వామ్యం, ఆదిలా బాద్ విమానాశ్రయం, దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టులకు భూకేటాయింపు వంటి కీలక అంశాలపై చర్చి ంచారు. అంతర్జాతీయ స్థాయిలో రక్షణ రంగ ప్రదర్శ నకు కేంద్ర సహకారం కోరారు.తెలంగాణలో పెట్టుబ డులను ఆకర్షించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిం చనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సులో భాగంగా నిర్వహించనున్న రక్షణ ఎక్స్‌పో-2026ను ప్రారంభించాల్సిందిగా కోరారు. ఢిల్లీలో బుధవారం రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రక్షణ రంగానికి సంబంధించిన పలు అంశాలతో పాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రతిపాదన లపై చర్చించారు.

**అంతర్జాతీయ స్థాయిలో రక్షణ ఎక్స్‌పో**

రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు సీఎం వివరించారు. ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శనతో పాటు భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ సంస్థలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి స్వయంగా హాజరై మార్గనిర్దేశం చేస్తే పాల్గొనేవారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**సూర్యకిరణ్, సారంగ్ బృందాల ప్రదర్శనకు విజ్ఞప్తి**

రక్షణ ఎక్స్‌పోను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని సీఎం కోరారు. ఎయిర్‌షో కోసం అవసరమైన గగనతల అనుమతులు మంజూరు చేయడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు సహకరించాలని కోరిన సీఎం.. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ఎక్స్‌పోలో ప్రదర్శించాలని సూచించారు. త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు కూడా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

**DRDO, రక్షణ రంగ సంస్థలకు ఆహ్వానం**

హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ వంటి రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలతో పాటు డీఆర్‌డీవోకు చెందిన ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొనేలా చూడాలని రేవంత్ రెడ్డి కోరారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రక్షణ సాంకేతికతను ప్రదర్శించేందుకు ఇది కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రతినిధులతో సమావేశాలకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాలు**

ఆదిలా బాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. రక్షణ శాఖ మొత్తం 1,500 ఎకరాలు కోరిన నేపథ్యంలో మరో 750 ఎకరాలను సేకరించి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు.

**దేవరకద్రలో DRDL ప్రాజెక్టుకు 416 ఎకరాలు**

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ ప్రాజెక్టు కోసం 416.18 ఎకరాల భూమిని కేటాయి ంచేందుకు టీజీఐఐసీ ఇప్పటికే అంగీకరి ంచిందని సీఎం తెలిపారు. మొత్తం భూమికి ఏడాదికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల పాటు భూమిని కేటాయించ నున్నట్లు వివరించారు. అవసరమైతే మరో రెండు సార్లు లీజు కాలాన్ని పొడిగించుకునే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు.

**సమావేశంలో పలువురు నేతలు**

రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ కోసం కొత్త యాప్..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. యూరియా బుకింగ్ కోసం కొత్త యాప్ తీసుకొచ్చింది. పాత యాప్ స్థానంలో కొత్త యాప్ రూపొందించింది. సెప్టెంబర్ 1 నుంచి కొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది. దీంతో రైతులు ఇక నుంచి ఈ యాప్ ఉఫయోగించాల్సి ఉంటుంది.తెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ జారీ చేసింది. యరియా బుకింగ్ కోసం కొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో యూరియా బుక్ చేసుకునేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ పేరుతో ఒక యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తొలుత కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టగా.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. అయితే ఇప్పుడు ఆ యాప్ స్థానంలో కొత్త యాప్ తీసుకొచ్చింది. ఆ యాపే పేరే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఖీఖీూ ూజూజూ) యాప్. ఇప్పటినుంచి ఈ యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ఈ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ భావిస్తోందితెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ జారీ చేసింది. యరియా బుకింగ్ కోసం కొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో యూరియా బుక్ చేసుకునేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ పేరుతో ఒక యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తొలుత కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టగా.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. అయితే ఇప్పుడు ఆ యాప్ స్థానంలో కొత్త యాప్ తీసుకొచ్చింది. ఆ యాపే పేరే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్. ఇప్పటినుంచి ఈ యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ఈ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ భావిస్తోందితెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ జారీ చేసింది. యరియా బుకింగ్ కోసం కొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో యూరియా బుక్ చేసుకునేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ పేరుతో ఒక యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తొలుత కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టగా.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. అయితే ఇప్పుడు ఆ యాప్ స్థానంలో కొత్త యాప్ తీసుకొచ్చింది. ఆ యాపే పేరే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఖీఖీూ ూజూజూ) యాప్. ఇప్పటినుంచి ఈ యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ఈ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ భావిస్తోంది తెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ జారీ చేసింది. యరియా బుకింగ్ కోసం కొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో యూరియా బుక్ చేసుకునేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ పేరుతో ఒక యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తొలుత కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టగా.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. అయితే ఇప్పుడు ఆ యాప్ స్థానంలో కొత్త యాప్ తీసుకొచ్చింది. ఆ యాపే పేరే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఖీఖీూ ూజూజూ) యాప్. ఇప్పటినుంచి ఈ యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ఈ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ భావిస్తోందియాప్ ఉపయోగించడం ఎలా..?

-గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోండిమీ మొబైల్ నెంబర్, ఆధార్, పట్టాదారు పాస్ బుక్ వివరాలతో లాగిన్ అవ్వండి
-భూమి ఎంత సాగు చేస్తున్నారు.. ఎంత విస్తీర్ణంలో అనే వివరాలు అందించండి
-ఎంత పరిమాణంలో ఎరువులు కావాలనేది ఎంచుకోండి
-అనంతరం మీ సమీపంలోని ఎరువుల డీలర్ల సమాచారం లభిస్తుంది
-డీలర్‌ను సెలక్ట్ చేసుకుని ప్రోసీడ్ అవ్వండి
-క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది
-అనంతరం డీలర్ దగ్గరికి వెళ్లి క్యూఆర్ కోడ్ చూపించి ఎరువులు తీసుకోవాలి

పట్టాదారు పాస్ బుక్ లేకపోతే ఏం చేయాలి..?

పట్టాదారు పాస్ బుక్, ఫార్మర్ ఐడీ లేనివారు ఆధార్ నెంబర్‌తో లాగిన్ అయ్యి ఎరువులు బుక్ చేసుకోవచ్చు. ముందుగా ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేయాలి. ఈ ఆప్షన్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవచ్చు. రెవెన్యూ రికార్డులు అప్డేట్ కానప్పుడు, చట్టబద్ధమైన భూమి వారసులు కానప్పుడు ఈ విధానంలో ఎరువులు బుకింగ్ చేసుకోవచ్చు. అయితే ఎరువుల్లో జరిగే అక్రమాలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ యాప్ తీసుకొచ్చింది. పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేపట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిల్చోవాల్సిన పరిస్థితులు గతంలో ఉండేవి. ఇప్పుడు ఈ యాప్‌తో ఆ బాధ తప్పింది. ఇంటి వద్ద నుంచే మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా ఆధార్ ధృవీకరణ ద్వారా నిజంగా అవసరం ఉన్నవారికి మాత్రమే యూరియా అందిస్తారు.

# హైదరాబాద్ ట్రాఫిక్‌కు చెక్..

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలకు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి కీలక పరిష్కారంగా మారనుంది. ఎస్ఆర్‌డీపీ కింద రూ.620 కోట్లతో 3.32 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లతో నిర్మించిన ఈ వంతెన చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు విస్తరించింది. హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలకు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి కీలక పరిష్కారంగా మారనుంది. ఎస్ఆర్‌డీపీ కింద రూ.620 కోట్లతో 3.32 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లతో నిర్మించిన ఈ వంతెన చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు విస్తరించింది. నల్గొండ ఎక్స్‌రోడ్ నుంచి ఒవైసీ ఆస్పత్రి జంక్షన్ వరకు ప్రయాణ సమయం 40 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గే అవకాశం ఉందిహైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపేందుకు చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా పాతబస్తీ, సంతోష్‌నగర్, నల్గొండ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లో నిత్యం ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు నిర్మించిన సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి కీలకంగా మారనుంది. నగరంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ూ=ఖూ)లో భాగంగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. సుమారు రూ.620 కోట్ల వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున ఈ వంతెనను ఏర్పాటు చేశారు. చంచల్‌గూడ జైలు నుంచి సంతోష్‌నగర్‌లోని యాదగిరి థియేటర్ వరకు ఇది విస్తరించింది. నాలుగు లేన్లతో నిర్మించిన ఈ బ్రిడ్జికి 2020లో శంకుస్థాపన చేశారుట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చార్మినార్, సంతోష్‌నగర్, ఛాదర్‌ఘాట్, మలక్‌పేట్ మీదుగా దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులకు సైదాబాద్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పెద్ద సమస్యగా ఉండేది. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కొత్త స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఈ సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి అక్బర్‌బాగ్ వద్ద ఒక అప్ ర్యాంప్, మరో మూడు డౌన్ ర్యాంపులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నగరంలో 2.3 కిలోమీటర్ల పొడవుతో ఇందిరా పార్క్-వీఎస్‌టీ స్టీల్ బ్రిడ్జి పొడవైన వంతెనగా ఉంది. సైదాబాద్ బ్రిడ్జి 3.32 కిలోమీటర్ల పొడవుతో దానిని మించనుంది.ఈ వంతెన అందుబాటులోకి వస్తే నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఒవైసీ ఆస్పత్రి జంక్షన్ వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం ఈ మార్గంలో 40 నిమిషాలకు పైగా సమయం పడుతుండగా, బ్రిడ్జి ద్వారా సుమారు 15 నిమిషాల్లో ప్రయాణం పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పనులు దాదాపు పూర్తికావడంతో త్వరలోనే వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పాతబస్తీతో పాటు సంతోష్‌నగర్, మలక్‌పేట్, ఛాదర్‌ఘాట్ ప్రాంతాల ట్రాఫిక్ ప్రవాహంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. ప్రయాణ సమయం, ఇంధన వినియోగం తగ్గడంతో పాటు వాహనదారులకు ఇబ్బందులు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు. దీంతో హైదరాబాద్ రవాణా వ్యవస్థలో ఈ వంతెన మరో కీలక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

# చదివింది 10 పెద్ద డాక్టర్లలా ఫోజులు! హైదరాబాద్‌లో 10 మంది ఫేక్‌గాళ్లు అరెస్ట్..

హైదరాబాద్‌లో నకిలీ వైద్యులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే క్లినిక్‌లు నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందిస్తున్న 10 మందిని అరెస్ట్ చేశారు. పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి మందులు, సెలైన్ బాటిళ్లు, సిరంజీలు, వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నకిలీ వైద్యుల దందాపై పోలీసులు కొరడా ఝుళిపించారు. కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఓటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు, వైద్య అధికారులతో కలిసి ఏకకాలంలో 10 నకిలీ క్లినిక్‌లపై మెరుపు దాడులు నిర్వహించారు. మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని పేట్‌బషీరాబాద్, మేడ్చల్, జగద్గిరిగుట్ట, సూరారం, పటాన్‌చెరు, ఆర్సీపురం తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే క్లినిక్‌లు నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందిస్తున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారుబుచ్చయ్ (35), సుధాకర్‌చారి (61), అంజగౌడ్ (49), రమావత్ ప్రకాష్ (26), మేకల అక్షయ్ (35), నారాయణ (50), ప్రహ్లాద్ (55), కొనపాల బుచ్చిబాబు (50), శ్రీనివాస్‌రావు (47), గంగారాం (55) ఉన్నారు. నిందితులు ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్హతలతోనే ఆర్ఎంపీ డాక్టర్లుగా చెలామణి అవుతూ క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కొన్ని క్లినిక్‌లలో బెడ్లు ఏర్పాటు చేసి చిన్నారులకు సైతం చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వైద్య పరిజ్ఞానం, సరైన అర్హతలు లేకుండానే రోగులకు సెలైన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు పోలీసులు తెలిపారుదాడుల్లో 9 బీపీ మిషన్లు, 10 థర్మామీటర్లు, 10 స్టెతస్కోప్‌లు, వెయింగ్ మిషన్లు, వివిధ రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, సిరంజీలు, ఎక్స్‌పైరీ అయిన మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు వైద్యం కోసం సరైన విద్యార్హతలు, వైద్య ధ్రువపత్రాలు కలిగిన డాక్టర్లను మాత్రమే సంప్రదించాలని సూచించారు. తమ పరిసరాల్లో నకిలీ వైద్యులు క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అయోధ్య రామ మందిరం ట్రస్ట్‌కు తొలి CEOగా జితేంద్ర మిశ్ర.. ఇంతకీ ఆయన ఎవరు?

అయోధ్య రామ మందిరం నిర్వహణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు తొలి పూర్తికాల ప్రధాన కార్యనిర్వహణ అధికారి గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్ర నియమితులయ్యారు. ట్రస్ట్ సమావేశంలో ఆయన పేరుకు ఆమోదం లభించింది.అయోధ్య రామ మందిరం నిర్వహణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు తొలి పూర్తికాల ప్రధాన కార్యనిర్వహణ అధికారి గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్ర నియమితులయ్యారు. ట్రస్ట్ సమావేశంలో ఆయన పేరుకు ఆమోదం లభించింది.భారత వైమానిక దళంలో కీలక బాధ్యతలు నిర్వహించిన జితేంద్ర మిశ్ర.. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో వెస్ట్రన్ కమాండ్‌కు నాయకత్వం వహించారు. ఆయనకు సైనిక పరిపాలన, నాయకత్వం, నిర్వహణలో విస్తృత అనుభవం ఉంది. జితేంద్ర మిశ్రా 39 ఏళ్ల సేవ తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు.

జితేంద్ర మిశ్రా భారత వైమానిక దళంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ అధికారి. నివేదికల ప్రకారం, ఆపరేషన్ టైగర్ హిల్, ఆపరేషన్ సఫేద్ సాగర్ వంటి కీలక సైనిక కార్యకలాపాల్లో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. తన సర్వీసు కాలంలో ఆయన 18కు పైగా రకాల యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను నడిపిన అనుభవం కలిగి ఉన్నారుఐఏఎఫ్‌లో జితేంద్ర మిశ్రా నిర్వహించిన కీలక పదవులు

ఫైటర్ స్క్వాడ్రన్ (మిగ్-21) కమాండింగ్ ఆఫీసర్
చీఫ్ టెస్ట్ పైలట్, ఎయిర్‌క్రాఫ్ట్ అండ్ సిస్టమ్స్ టెస్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్
చీఫ్ టెస్ట్ పైలట్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ , నాసిక్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్, 15 వింగ్ (బరేలీ), 18 వింగ్ (పఠాన్‌కోట్) డైరెక్టర్, ఆపరేషనల్ ప్లానింగ్ అండ్ అసెస్‌మెంట్ బృందం డైరెక్టర్ జనరల్ (ఎయిర్‌క్రూ రిక్వైర్‌మెంట్స్) అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్రాజెక్ట్స్), ఎయిర్ హెడ్‌క్వార్టర్స్ కమాండెంట్, ూూజు డిప్యూటీ చీఫ్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (డాక్ట్రిన్, ఆర్గనైజేషన్ అండ్ ట్రైనింగ్) డిప్యూటీ చీఫ్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఆపరేషన్స్) ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, వెస్టర్న్ ఎయిర్ కమాండ్ --- జనవరి 1, 2025 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు ఈ బాధ్యతలను పరిశీలిస్తే, విమానయానం, సైనిక కార్యకలాపాలు, ఆపరేషనల్ ప్లానింగ్, పరిపాలన, నాయకత్వం వంటి విభిన్న రంగాల్లో జితేంద్ర మిశ్రాకు విస్తృత అనుభవం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, రామ మందిర ట్రస్ట్‌కు జజూ నియామక ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా మొత్తం 5,585 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించిన అనంతరం అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేసి, చివరకు ముగ్గురు అభ్యర్థులతో కూడిన తుది ప్యానెల్‌ను ట్రస్ట్‌కు సమర్పించారు. రామ మందిర నిర్మాణం, ఆలయ నిర్వహణ, భక్తుల దర్శన వ్యవస్థ, పరిపాలనా వ్యవహారాలు వంటి అంశాలు మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక జజూ నియామకం ద్వారా ట్రస్ట్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో మండిపోతున్న ఉల్లిపాయల ధరలు

కొద్ది రోజుల క్రితం కిలో ఉల్లి రూ.20గా ఉండగా.. ఇప్పుడు ఏకంగా డబుల్ అయింది సామాన్యులకు బ్యాడ్‌న్యూస్. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. కూరగాయలతో పాటు సరుకుల ధరలు పెరుగుతుండటంతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. రోజువారీ కూలీ చేసుకుని జీవితం కొనసాగించేవారు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల టమాట ధరలు పెరగ్గా.. ఇప్పుడు ఉల్లిపాయల ధరలు గత కొద్దిరోజులుగా మండిపోతున్నాయి. ఒకవైపు చక్కెర ధరలు పెరుగుతున్న క్రమంలో ఇప్పుడు ఉల్లి కూడా తోడైంది. గత కొద్ది రోజుల్లో ఉల్లి ధరలు గణనీయంగా పెరిగి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. వంటిట్లో అవసరమైన అత్యంత నిత్యావసర వస్తువుల్లో ఉల్లిపాయలు ఒకటి. రోజూ వంటల్లో దీనిని ఉపయోగిస్తూ ఉంటారు. ఇది లేనిది ఏ కూర కూడా వండటానికి కుదరదు. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20కే లభించగా.. ఇప్పుడు రెట్టింపయ్యాయి.హైదరాబాద్‌లో ఉల్లి ధర ఎంతంటే..? తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతోంది. హైదరాబాద్‌లోని హెహిదీపట్నం రైతు బజార్‌లో చూస్తే సెప్టెంబర్ 2వ తేదీన కిలో ఉల్లిపాయలు రూ.40గా ఉండగా.. టమాట రూ.19, వంకాయ రూ.35, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.37, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.65, క్యారెట్ రూ.37, దొండకాయ రూ.23, చిక్కుడు కాయ రూ.35, బీట్ రూట్ రూ.32, ఆలుగడ్డ రూ.16, కీర రూ.18, దోస రూ.15, సొరకాయ రూ.9, పొట్లకాయ రూ.13, చామ రూ.25 వద్ద కొనసాగుతున్నాయి.

## ఇలాక్కూడా చేస్తారా! ఇన్‌స్టా రీల్స్ చూసి దొంగనోట్ల తయారీ ముగ్గురు అరెస్ట్

శంషాబాద్‌లో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రూ.2.91 లక్షల నకిలీ నోట్లతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నకిలీ నోట్లను తయారు చేసినట్లు విచారణలో తేలింది. సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌పై చర్యలుంటాయని పోలీసులు హెచ్చరించారు.శంషాబాద్: ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి నకిలీ కరెన్సీ తయారు చేసి చలామణి చేస్తున్న ముఠా గుట్టును శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నల్లగొండ జిల్లాకు చెందిన రమావత్ రాము, రమావత్ మోతిలాల్, రమావత్ గాంధీ, సుధీర్ కలిసి నకిలీ నోట్ల తయారీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు వెల్లడించారుఇన్‌స్టాగ్రామ్‌లోని రీల్స్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేసే విధానాన్ని తెలుసుకున్న నిందితులు.. రూ.500, రూ.200, రూ.100 నోట్లను తయారు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రాత్రి వేళల్లో మద్యం దుకాణాలు, పాన్ డబ్బాల వద్ద నకిలీ నోట్లను చలామణి చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నకిలీ కరెన్సీ చలామణిపై సమాచారం అందడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.2,91,100 విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన కలర్ ప్రింటర్, లామినేటర్, ఇంక్ డబ్బాలు, ఇతర ముడిసరుకులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో నకిలీ కరెన్సీ తయారీ లేదా చలామణికి సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ కేవస్ రావు హెచ్చరించారు.

# బీజేపీ కార్యాలయంపై దాడికి నిరసనగా ఆందోళన

-రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు..
-బీజేపీ ఓబీసీ మోర్చా నేతల అరెస్ట్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 02:(తెలంగాణ పత్రిక)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారంటూ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. మాదినగూడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులు ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. దిష్టిబొమ్మ దహనానికి పోలీసులు అనుమతి లేదంటూ అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా





అధ్యక్షులు శ్రీ సీత రామరాజు, కొమరాంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా ఇన్‌చార్జి నందనం విష్ణు దత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మహేష్ యాదవ్తో పాటు పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నాయకులను అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల చర్యను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయాలు, పార్టీ నాయకులపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. దాడులకు నిరసనగా చేపట్టిన ఆందోళనను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తోందని వారు ఆరోపించారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు..

# అనుమతులు లేకుండానే ఆకాశహర్మ్యమా

-సెట్‌బ్యాక్స్‌కు చుక్కెదురు.. లోతైన సెల్లార్ నుంచి ఆకాశాన్ని తాకే అంతస్తులు!
-మాదాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్--50 అధికారుల మౌనం వెనుక మతలబేంటి?
-అంజయ్యనగర్ భవన ప్రమాదం మరువకముందే మరో నిర్మాణం.. చర్యలు ఎప్పుడూ?

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 02:(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం, సిఎంసి పరిధిలోని మాదాపూర్ జీహెచ్ఎంసీ సర్కిల్--50 పరిధిలో నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా ఓ బహుళ అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్నదనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అయ్యప్ప సొసైటీ, ఎస్‌బీఐ అధికారుల కాలనీ, సిద్ధి వినాయక నగర్‌లోని ప్లాట్ నంబర్ 2-56/9సి/11లో నిర్మాణంలో ఉన్న భవనంపై స్థానికంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవనం చుట్టూ సెట్‌బ్యాక్స్ నిబంధనలు పాటిస్తున్నారా? నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు మంజూరయ్యాయి? అనుమతించిన అంతస్తుల మేరకే నిర్మాణం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫొటోలో కనిపిస్తున్న నిర్మాణాన్ని పరిశీలిస్తే భవనం పరిమాణం, అంతస్తుల సంఖ్య, రహదారి వైపు వదిలిన ఖాళీ స్థలం తదితర అంశాలపై అధికారుల తనిఖీ అత్యవసరంగా కనిపిస్తోంది. నిబంధనలకు విరుద్ధమైతే ఇంతకాలం చర్యలెందుకు నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారా? నిర్మాణ అనుమతి పత్రాలను తనిఖీ చేశారా? అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా భవనం పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అన్నది అధికారిక రికార్డులు, మంజూరైన నిర్మాణ ప్రణాళిక, క్షేత్రస్థాయి కొలతల ఆధారంగా తేల్చాల్సి ఉంది. అయినప్పటికీ నిర్మాణం సాగుతున్న తీరుపై అధికార యంత్రాంగం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**విద్యా సంస్థ బోర్డు ముందే.. అనుమతులు ఏమిటి?**

ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతుండగానే భవనంపై ఫిజిక్స్ వాలా -- ఐఐటీ, జేఈఈ, నీట్,






ఫౌండేషన్ అంటూ విద్యా సంస్థకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయడం మరిన్ని ప్రశ్నలకు తావిస్తోంది. భవన నిర్మాణం పూర్తయిందా? విద్యా సంస్థ నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? భవన వినియోగానికి అనుమతి పొందారా? అన్న విషయాలను అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**అంజయ్యనగర్ ఘటన నుంచి గుణపాఠం లేదా?**

ఇదే మాదాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్--50 పరిధిలో ఇటీవల అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిన ఘటనను ప్రజలు ఇంకా మరువలేదు. నిర్మాణ భద్రతపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో మరో భారీ నిర్మాణం విషయంలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**భవనం కూలిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు..**

కూలకముందే నిబంధనలను అమలు చేయాలి అని స్థానికులు అంటున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది భవనం నిర్మాణంలో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కూలీలు, విద్యార్థులు, సిబ్బంది, చుట్టుపక్కల నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగిన తర్వాత ఒక చిన్నస్థాయి అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం కాకుండా, నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన స్థాయి నుంచి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారుల వరకు బాధ్యతను ముందుగానే నిర్ధారించాలి అనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**బాలకృష్ణకు తెలియదా?**

మాదాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్--50 ఉప కమిషనర్ బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న పరిధిలోనే ఈ నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో, సంబంధిత అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవనం నిబంధనలకు అనుగుణంగానే ఉందని అధికారులు భావిస్తే, మంజూరైన ప్లాన్, అనుమతుల వివరాలు, అనుమతించిన అంతస్తుల సంఖ్య, సెట్‌బ్యాక్ వివరాలు బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే నోటీసులతో కాలయాపన చేయకుండా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు ఈ భవనానికి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎన్ని అంతస్తులకు? నిర్మాణం అనుమతించిన ప్లాన్ ప్రకారమే జరుగుతోందా? సెట్‌బ్యాక్స్ నిబంధనలు పాటించారా? విద్యా సంస్థ నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా ఈ ప్రశ్నలకు మాదాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్--50 అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే వరకు జీహెచ్ఎంసీ యంత్రాంగం వేచి చూస్తుందా.. లేక ఇప్పుడే క్షేత్రస్థాయి తనిఖీ చేసి వాస్తవాలను వెలుగులోకి తెస్తుందా? అనేది వేచి చూడాలి..

# పది నెలలుగా పట్టించుకోని అధికారులు: కొత్తగూడెం ASWO ఆఫీసు అధ్వాన పరిస్థితి!

కొత్తగూడెం: సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం డివిజన్‌లోని సహాయ షెడ్యూల్డ్ కులాల సంక్షేమాధికారి (ASWO) కార్యాలయం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. గత 10 నెలలుగా ఈ కార్యాలయాన్ని అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆఫీసు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:**

విద్యుత్, నీటి సరఫరా నిలిపివేత: గత మూడు నెలలుగా ఆఫీసులో విద్యుత్, తాగునీటి సరఫరా లేకపోవడంతో నిత్యం పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ కుర్చీలే దర్శనం: సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా




ఉన్నతాధికారుల్లో చలనం లేదు. ఆఫీసుకు ఎప్పుడు వెళ్లినా అధికారులు అందుబాటులో ఉండకపోవడం, కేవలం ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడం పరిపాటిగా మారింది. ఇంటి యజమాని హెచ్చరికలు: అద్దె చెల్లించకపోవడం లేదా పర్యవేక్షణ లేకపోవడంతో ఆఫీసును వెంటనే ఖాళీ చేయాలని ఇంటి యజమాని పదేపదే ఒత్తిడి తెస్తున్నాడు. సతమతమవుతున్న సిబ్బంది: కొత్తగూడెం డివిజన్‌లో మరో అనుకూలమైన రూమ్ కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యం చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వినతులు ఇస్తున్నా స్పందించని అధికారుల వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కొత్తగూడెం ASWO కార్యాలయానికి విద్యుత్, నీటి సౌకర్యం పునరుద్ధరించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ వైయస్సార్ వర్ధంతి: ఘనంగా నివాళు లర్పించిన మాజీ వైస్ సర్పంచ్ దారా యుగంధర్



తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 2

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ వైస్ సర్పంచ్ దారా యుగంధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారా యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యాంశాలను వెల్లడించారు: మహానాయకుడు వైయస్సార్: తరతరాలు గుర్తుండిపోయే నాయకత్వంతో, ఇతరులు ఆదర్శంగా తీసుకునేలా అద్భుతమైన పాలన అందించిన గొప్ప నాయకుడు వైయస్సార్. చిరస్మరణీయ సంక్షేమం: ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, జ్ఞాపకాలు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి. ఈ కార్యక్రమంలో పాకనాటి శ్రీనివాసరావు, శేషాద్రి, భవానీ కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల దీక్షకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం మద్దతు: రాష్ట్ర ఉపాధ్యక్షులు గండేటి సూర్యనారాయణ



చర్ల: సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక

చర్ల మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు గండేటి సూర్యనారాయణ, చర్ల మండల అధ్యక్షులు అర్జాంగి జోగారావు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.దశిరీష కుటుంబానికి భరోసానివ్వాలి: గండేటి సూర్యనారాయణ అనంతరం ములకలపల్లికి చెందిన నరసయ్య కుమార్తె శిరీష దారుణ హత్యను గండేటి సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని, తక్షణమే ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఆదివాసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ నూతన సీఐగా బాబు లాల్ బాధ్యతల స్వీకరణ

-శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత.. ప్రజలకు అందుబాటులో ఉంటా




ఆత్మకూర్, సెప్టెంబర్ 02: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్ఓ)గా బాబు లాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో గీసుకొండ, వరంగల్ ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఆయా విభాగాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి అధికారిగా గుర్తింపు పొందారు. బదిలీపై ఆత్మకూర్‌కు వచ్చిన బాబు లాల్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా నేరుగా పోలీసులను సంప్రదించాలని, ప్రజల సహకారంతో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షిస్తామని నూతన సీఐ బాబు లాల్ పేర్కొన్నారు.

# ఎరువుల అధిక ధరలకు అడ్డుకట్టేదీ






**-రూ.266.50 యూరియా బస్తా రూ.300కు విక్రయం**
**-బిల్లులో మాత్రం అసలు ధరే!**
**-రవాణా, హమాలీ పేరుతో రైతుల నుంచి అదనపు వసూళ్లు**
**-అధికారుల తనిఖీలు ప్రకటనలకే పరిమితం**
**-నంగునూరులో ఒక్కరోజే 560 బస్తాలపై రూ.18,760 అదనపు వసూలు చేసినట్లు రైతుల ఆరోపణ**

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):
రైతులకు అందుబాటులో ఉండాల్సిన ఎరువులే ఇప్పుడు అదనపు వసూళ్లకు మార్గంగా మారుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాల్సి ఉన్నప్పటికీ, కొందరు ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు రవాణా, హమాలీ ఛార్జీల పేరుతో రైతుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. రైతులు చెల్లించిన అదనపు మొత్తానికి బిల్లులు ఇవ్వకుండా, బిల్లులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన అసలు ధరనే చూపిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**బస్తా ధర రూ.266.50 బస్తా.. తీసుకునేది రూ.300**

యూరియా బస్తా ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50 కాగా, సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతుల నుంచి రూ.300లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదనంగా ఎందుకు డబ్బులు తీసుకుంటున్నారని రైతులు ప్రశ్నిస్తే.. రవాణా, హమాలీ ఖర్చులు అవుతున్నాయని విక్రయ కేంద్రాల నిర్వాహకులు సమాధానం చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. అయితే ఆ అదనపు మొత్తాన్ని బిల్లులో నమోదు చేసి ఇవ్వాలని కోరినా బిల్లు ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మంగళవారం సిద్ధన్నపేటకు చెందిన ఓ రైతు యాప్ ద్వారా నంగునూరులోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఫర్టిలైజర్స్ దుకాణంలో తొమ్మిది యూరియా బస్తాలను బుక్ చేసుకున్నాడు. వాటికి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ.2,398.50 బిల్లు చెల్లించాల్సి ఉంది. అయితే దుకాణ నిర్వాహకుడు రూ.2,700 చెల్లించాలని కోరినట్లు రైతు చెబుతున్నాడు. రూ.301.50 అదనంగా ఎందుకు చెల్లించాలని ప్రశ్నించగా రవాణా, హమాలీ ఖర్చులని చెప్పడంతో రైతు ఆ మొత్తాన్ని కూడా చెల్లించాడు. గూగుల్ పే(యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీ 624337966714) ద్వారా రూ.2,700 చెల్లించినట్లు రైతు పేర్కొన్నాడు. అనంతరం బిల్ నంబర్ 891 ద్వారా మాత్రం రూ.2,398.50కే బిల్లు ఇచ్చారని, తాను చెల్లించిన మొత్తం రూ.2,700కు పూర్తి బిల్లు ఇవ్వాలని కోరినా ఇవ్వలేదని రైతు



ఆరోపిస్తున్నాడు.

**ఒక్కొక్క బస్తాకు రూ.34 అదనం**

ఇదే తరహాలో సిద్ధన్నపేటకు చెందిన మరో రైతు నంగునూరులోని మరో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం---2 సీడ్స్, పెస్టిసైడ్స్ & ఫర్టిలైజర్స్ దుకాణంలో యాప్ ద్వారా ఏడు యూరియా బస్తాలను బుక్ చేసుకున్నాడు. అసలు బిల్లు రూ.1,862 కాగా, రవాణా, హమాలీ ఛార్జీల పేరుతో కలిపి రూ.2,100 చెల్లించాలని నిర్వాహకుడు చెప్పడంతో రైతు నగదు చెల్లించాడు. అయితే అనంతరం బిల్ నంబర్ 984 ద్వారా రూ.1,862కే బిల్లు ఇచ్చారని రైతు చెబుతున్నాడు. అదనంగా చెల్లించిన రూ.238కు కూడా బిల్లు ఇవ్వాలని కోరినా స్పందించలేదని ఆరోపించాడు. మరో రైతు నాలుగు యూరియా బస్తాలు బుక్ చేసుకుని రూ.1,064లకు గూగుల్ పే(యూపీఐ 624546683221) ద్వారా రూ1,200లు చెల్లించారు. బిల్లు (నంబర్ 996)మాత్రం రూ.1064 లకు ఇచ్చారు.

**ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా.. 'కనుక్కుంటానండి' అంటూ విషయం దాటవేత?**

ఈ వ్యవహారంపై రైతులు మండల వ్యవసాయ అధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రవాణా, హమాలీ ఖర్చులు ఉంటాయని అధికారి చెప్పినట్లు రైతులు పేర్కొన్నారు. అయితే ఆ ఖర్చులను కూడా బిల్లులో నమోదు చేసి ఇవ్వాలని రైతులు కోరగా, "నేను కనుక్కుంటానండి" అంటూ ఫోన్ పెట్టేశారని, ఆ తర్వాత పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని రైతులు వాపోతున్నారు. రైతుల ఆరోపణలు నిజమైతే ఇది కేవలం కొద్దిమంది రైతులకు సంబంధించిన వ్యవహారం కాదని, ప్రభుత్వ ధరకు ఎరువులు అందించాల్సిన వ్యవస్థలోనే పారదర్శకతపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఒక్కరోజులోనే రూ.18,760 రైతులపై అదనపు భారం ?**

మంగళవారం నంగునూరులోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా 560 యూరియా బస్తాలు విక్రయించినట్లు సమాచారం. ఒక్కో బస్తాపై రూ.33.50 చొప్పున అదనంగా వసూలు చేస్తే, 560 బస్తాలపై రూ.18,760 అదనపు భారం రైతులపై పడినట్లవుతుంది. ఇది ఒక్కరోజు వ్యవహారమే అయితే.. ఇదే పద్ధతి ప్రతిరోజూ కొనసాగితే నెలలు, సంవత్సరాల వ్యవధిలో రైతుల నుంచి ఎంత మొత్తంలో అదనంగా వసూలు చేస్తున్నారో అధికారులు సమగ్రంగా విచారణ చేస్తేనే తేలుతుంది.

**తనిఖీలు లేవు? చర్యలు లేవు?**

ప్రభుత్వ ధరలకే ఎరువులు విక్రయించాలని వ్యవసాయ శాఖ అధికారులు పదేపదే ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది తనిఖీలు చేస్తున్నప్పటికీ అవి కేవలం ప్రచారానికే పరిమితం అవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ఒక వైపు నష్ట పోతుంటే.. సాగుకు అవసరమైన ఎరువుల వద్దే






అదనపు భారం మోపడం ఎంతవరకు సమంజసం? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**విక్రయాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి**

నంగునూరులోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో గత కొంతకాలంగా జరిగిన విక్రయాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. యాప్‌లో నమోదైన బుకింగులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలు, బిల్లులు, డిజిటల్ చెల్లింపులు, నగదు లావాదేవీలను పరిశీలించాలని కోరుతున్నారు.

**రవాణా, హమాలీ ఛార్జీలు ఎత్తి వేయడంతో...?**

ఎరువుల బస్తాలకు రవాణా, హమాలీ ఛార్జీలను ప్రభుత్వం లేదా ఎరువుల కంపెనీలు చెల్లించేవి. గత కొంత కాలంగా ఈ చార్జీలను చెల్లించడం లేదు. దీంతో వీటి భారం తమపై పడుతోందని డీలర్లు వాపోతున్నారు. దూరాన్ని బట్టి ఒక బస్తాకు రూ.20లు రవాణా, రూ.8 నుంచి రూ.12 వరకు పడుతోందని చెప్పారు. ఈ డబ్బులను తామే చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. వీటిని రైతుల నుంచి వసూలు చేయక తప్పని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఈ స్థితిలో డీలర్లపై కఠినంగా వ్యవహరిస్తే వారు ఎరువులను తెప్పించలేని పరిస్థితి ఏర్పడుతుందని, అసలే ఎరువుల కొరత ఉన్న పరిస్థితుల్లో డీలర్లపై వత్తిడి తీసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని పేరు చెప్పడానికి ఇష్టపడని జిల్లాలోని ఒక వ్యవసాయాధికారి వాపోయారు. ఇటు రైతులను సముదాయించలేక అటు డీలర్లపై చర్యలు తీసుకోలేక తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని సదరు అధికారి ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా, హమాలీ ఛార్జీలు నిజంగా వర్తిస్తే వాటికి సంబంధించిన అధికార నిబంధనలు ఏమిటి? ఎవరు నిర్ణయించారు? ఎంత వసూలు చేయాలి? ఆ మొత్తానికి బిల్లు ఎందుకు ఇవ్వడం లేదు? అనే అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రైతుల నుంచి అదనంగా వసూలు చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత విక్రయ కేంద్రాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని రైతులకు తిరిగి ఇప్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రకటనలతో కాదు.. కఠిన చర్యలతోనే రైతులకు న్యాయం**

రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎరువులు అందుతున్నాయా లేదా అన్నది తనిఖీ చేయడం అధికారుల బాధ్యత. బిల్లులో ఒక ధర, వాస్తవంగా వసూలు చేసే ధర మరోటి అయితే అది సాధారణ 'రవాణా, హమాలీ ఖర్చుల' వ్యవహారమా? లేక రైతులపై అదనపు భారం మోపుతున్నారా? అన్నది అధికార యంత్రాంగం తేల్చాల్సిందే. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, రైతుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటారా? లేక ఎప్పటిలాగే ప్రకటనలకే పరిమితం అవుతారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## ఇందిరమ్మ రాజ్యంలో.. సంక్షేమ ఫలాలు

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



పాపన్నపేట, సెప్టెంబర్ 02:(తెలంగాణ పత్రిక)



ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,స్మార్ట్ రేషన్ కార్డులు,సన్న బియ్యం పేదలకు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచుల ఫోరమ్ మండలాధ్యక్షుడు వెంకటేశం,నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,మల్లప్ప,సూఫీ తదితరులు ఉన్నారు.

## పాపన్నపేట...22ఏ లో చేర్చిన రైతు భూములను తక్షణమే తొలగించాలి



పాపన్నపేట, సెప్టెంబర్ 02 :(తెలంగాణ పత్రిక)
మహాధర్నాలో బీజేపీ నేతల డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం 22ఏ లో చేర్చిన రైతు భూములను తక్షణమే తొలగించాలనీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.బుధవారం రోజు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏవైతే పొరపాటు చేసి 22 ఏ లో రైతుల భూములను చేర్చిందో వాటిని తక్షణమే తొలగించాలనీ,దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజు ఆధ్వర్యంలో పాపన్నపేట మండలం నుండి 60 మంది బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీకొండ రాములునేత,కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రన్న,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సిద్ధిరాములు, నార్సింగ్ ఉపసర్పంచ్ శ్రీరామ్ నరేష్,సీనియర్ నాయకులు దుర్గయ్య, డా.రాజేందర్,బుల్లెట్ యేసు,మాజీ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, శంకర్ గౌడ్,నామపూర్ వార్డ్ మెంబర్ కుమార్, పాపన్నపేట సుంకరి కిష్టయ్య, కనకంటి విట్టల్ ,దుర్గయ్య,గోపాల్, రామచందర్, వెంకట్,మల్లేశం,నాగరాజ్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 2 ( తెలంగాణ పత్రిక)
పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద, పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు, పట్టణ అధ్యక్షులు. బూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో, స్వర్గీయ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, 17వ వర్ధంతి, కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, పేద ప్రజల సంక్షేమం కోసం, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన, గొప్ప మహానీయుడు, రైతులకు ఉచిత కరెంటు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇండ్లు, 108, విద్యా వైద్యం ఉపాధి లాంటి అనేక సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టి, పింఛన్లు, క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు, అందే విధంగా కృషి చేసిన మహనీయుడు, ఈ కార్యక్రమంలో, బీసీ సెల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సయ్యద్ మస్రత్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, అక్బర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాంసాని శ్రీనివాస్, మంతన్ నర్సింగ్, దొడ్డుపల్లి జగదీష్, టి సుభాష్ రావు, సంసిర్ బేగ్, ఇమ్రాన్, తాడూరు శ్రీమాన్, కమల్, పురిల్ల సుధాకర్, తిర్రి రాజేందర్, సల్మాన్, నతట్ల కుమార్, గంగుల వెంకటేశం, కాజా బాషా, క్రాంతి, మార్వాటి రవి, నక్క సతీష్, ముక్కెర రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనకు చరమగీతం పాడుతాం

**-నిరసన ర్యాలీలో పాల్గొన్న జీవన్ రెడ్డి,విద్యాసాగర్ రావు, దావ. వసంత.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. బీఆర్ఎస్ జెండాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే ఫ్లకార్డులతో నాయకులు, కార్యకర్తలు కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. 420 అడుగుల భారీ



ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ప్రజా వంచన పాలన సాగుతోందని విమర్శించారు. రైతులు, మహిళలు, పెన్షనర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. "కేసీఆర్ రావాలి.. రేవంత్‌రెడ్డి పోవాలి. ఉద్యమాల గడ్డ జగిత్యాల నుంచే రేవంత్‌రెడ్డి పాలన పతనం ప్రారంభమవుతుంది" అని అన్నారు. కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వారం రోజుల పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు గడుస్తున్నా హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు పూర్తిగా అవాస్తవం

-భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు.

-సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని పేర్కొంది. బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు వెల్లడించింది. నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి, ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించడం జరిగింది. తొలుత జనవరి 15వ తేదీ వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22వ తేదీ వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది. అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో దానిని విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది. భూగర్భ గనులను మరింత సమర్థ వంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

# 22ఏ, రీ సర్వేలను క్షేత్రస్థాయిలోపరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక! ప్రతినిధి

పున్నం సారయ్య





ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, మహబూబాబాద్ జిల్లాలోరీసర్వేకు, ఎంపికైన(70) గ్రామాలలో సర్వేకొనసాగుతుందని, వక్షద్బంది గాస రేవులు, నిర్వహించాలని కలెక్టర్స్నేహ, శబరిష్, సంబంధిత అధికారులను, ఆదేశించారు. కలెక్టర్ స్నేహ శబరిష్, బుధవారం జిల్లాలోని తొర్రూరు మండల కేంద్రంలో రీ సర్వేకు ఎంపికైన జమిస్తాన్పురం, కానాపురం, వెంకటాపురం, కర్కాల, గోపాలగిరి, మడిపల్లి ( 6) గ్రామాలలో ఈరోజు జమస్తాన్పూర్ లో జరుగుతున్న రీసర్వేలు,కలెక్టర్,స్వయంగా, పరిశీలించారు, ఈ సందర్భంగా ఇప్పటివరకు గ్రామంలో (190) ఎకరాల పట్టా భూములను సర్వే చేయడం జరిగిందని, జులై 10 నుండి సర్వే కొనసాగుతుందని, లక్ష్యం లోపు పూర్తి చేయాలని సంబంధిత, అధికారులను, ఆదేశించారు. అనంతరం తొర్రూరు తహసిల్దార్, కార్యాలయంలో 22ఏ, పైనిషేధితజాబితాలో, వ్యవసాయేతర భూముల ను సక్రమంగా గుర్తించాలని, భూసమస్యలకు సంబంధించి రికార్డులలో ఎక్కడైనా వ్యవసాయేతర,భూముల(ప్రభుత్వ,కార్యాలయాలు,స్కూల,సబ్డివిజన్,తదితరఅంశాలపై,ప్రత్యేకంగాతనిఖీలు,నిర్వహించాలని ప్రభుత్వ సూచించిన ప్రకారం 22 ఏ, సు పకడ్బందిగాఅమలుచేయాలనిసంబంధిత,అధికారులను కలెక్టర్ ఆదేశించారు, కార్యాలయ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని సూచించారు, ఈ పర్యటనలు కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు అండగా ఉచిత కోచింగ్ కు ప్రవేశ పరీక్ష నిర్వహణ

-గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-



ప్రతిభకు ఆర్థిక పరిస్థితి అడ్డుకాకూడదు అనే ఉద్దేశ్యంతో ఉచిత కోచింగ్కు ప్రవేశ పరీక్ష యువత భవిష్యత్తుకు అండగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో శ్రీధర్ కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత కోచింగ్ అందించేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మిర్యాలగూడలో నాగార్జున జూనియర్ & డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష జరిగింది. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ ఎస్ ఐ, కానిస్టేబుల్, అటవీ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు నాణ్యమైన ఉచిత కోచింగ్ అందించనున్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కష్టపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల యువతకు ఈ అవకాశం ఎంతో ఉపయోగకరం. ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఖరీదైన కోచింగ్ తీసుకోలేని విద్యార్థులకు ఈ ఉచిత శిక్షణ వారి లక్ష్యాన్ని చేరుకునేందుకు మంచి వేదికగా నిలుస్తుంది. గతంలోనూ యువత కోసం ఉచిత కోచింగ్ కార్యక్రమాలకు సహకరించిన గుత్తా అమిత్ రెడ్డి మరోసారి నల్లగొండ జిల్లా యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. ఒక యువకుడికి ఉద్యోగం వస్తే ఒక కుటుంబానికి భరోసా లభిస్తుంది. ప్రతిభ ఉన్న యువతకు ఆర్థిక పరిస్థితి అడ్డుకాకుండా సరైన శిక్షణ, అవకాశాలు కల్పించడం సమాజానికి చేసే మంచి సేవ. ప్రవేశ పరీక్ష నిర్వహణకు సహకరించిన నాగార్జున కళాశాల వ్యవస్థాపకులు అనుముల మధుసూదన్ రెడ్డి కి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వేణు కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమానికి గుడిపాటి సైదులు బాబు హాజరయ్యారు. శ్రీధర్ కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ టీం సభ్యులు కళ్యాణ్, వినయ్ దగ్గరుండి ప్రవేశ పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. నల్లగొండ జిల్లా యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలనే లక్ష్యంతో ఈ అవకాశాన్ని కల్పిస్తున్న గుత్తా అమిత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ తమ లక్ష్యాన్ని సాధించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ పైన అవగాహన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ కెరీర్ గైడ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాలలో రెండు రోజుల శిక్షణ లో భాగంగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గా టాస్క్ కరీంనగర్ బ్రాంచ్ రిలేషన్ మేనేజర్ హాజరైనారు ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రెండు రోజుల ప్రోగ్రాంని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ భాష పైన పట్టు సాధించాలని, ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కి అనుగుణంగా మార్చుకొని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు కళాశాలలో విద్యార్థులకు అకాడమిక్ తో పాటు టాస్క్ పైన ఏ కార్యక్రమమైనా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు టాస్క్ పైన ఐదు నుంచి ఆరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకున్నప్పుడు మాత్రమే జాబ్ పొందడం ఈజీ అవుతుంది అని తెలిపారు హాజరైన రిసోర్స్ పర్సన్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ టాస్క్ లో జాయిన్ అయిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కళాశాలలో చదువుతున్నప్పుడే కాకుండా డిగ్రీ పూర్తి అయిన తర్వాత కూడా టాస్క్ ద్వారా విద్యార్థులకు బయట ఉద్యోగాలకు కూడా తగిన ప్రాధాన్యత ఉంటుందనీ 21వ సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్, క్యాంపస్ టు కార్పోరేట్,ప్రైడ్ మహీంద్రా, ఎంటర్ప్రెన్యూర్షిప్,సాఫ్ట్ స్కిల్స్, ఎంప్లాయబుల్ స్కిల్స్ ఇలాంటి ప్రోగ్రామ్స్ అన్నీ కూడా టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన పొందుతారని తెలిపారు టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ ఒక క్వాలిఫికేషన్ సరిపోదని డిగ్రీ తో పాటు టాస్క్ లో చెప్పే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం ఈజీ అవుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, పాక ధర్మపురి, డాక్టర్ ఆంజనేయులు, వి. వాణి, డాక్టర్ అడిపిష్టు, డాక్టర్ ఖ. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరిత్, కృష్ణ ప్రసాద్, మహేష్,శంకర్,దీపిక, భార్గవి,అక్కల్ల తదితరులు పాలుగోన్నారు

## రాష్ట్రస్థాయికి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపిక



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

రాజన్న సిరిసిల్ల జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యం లో జరిగిన యోగ పోటీలలో గంభీరావుపేట్ మండలానికి చెందిన సైమా అకాడమీలో 20 మంది క్రీడాకారులు పాల్గొనగా 8 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు అని యోగ కోచ్ దేవయ్య సైమా అకాడమీ కోచ్ విక్రం తెలిపారు ఎంపికైన క్రీడాకారులు 8–10 వయస్సు గర్ల్స్ విభాగం లో డి. వైష్ణవి గోల్డ్ మెడల్ 10–12 వయస్సు గర్ల్స్ విభాగం లో డి. ప్రహర్షిని బ్రాంజ్ మెడల్ 12–14 వయస్సు గర్ల్స్ విభాగం లో డి. అనన్య ఈ సాన్య శ్రీ బ్రాంజ్ మెడల్ 14–16 వయస్సు గర్ల్స్ విభాగం లో ఆర్. రేణు శ్రీ బ్రాంజ్ మెడల్ 12–14 వయస్సు బాలుర విభాగం లో 1) అమిత్ రాజ్ గోల్డ్ మెడల్ 2) ఎమ్. రుత్విక్ బ్రోజ్ మెడల్ 45 వయస్సు పైబడిన క్రీడాకారులు 1) సుంకోజు రమేష్ గోల్డ్ మెడల్ ఇట్టి పథకాలు సాధించిన క్రీడాకారులను డి వై ఎస్ ఒ అజ్మీరా రాందాస్, పీడీ ప్రభాకర్, యోగ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, ఇంటర్నేషనల్ యోగ మెడలిస్ట్ దేవయ్య, ఉషు సెక్రటరీ విక్రం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీ లు ఉపాధ్యాయ బృందం, మార్నింగ్ వాకర్ అసోసియేషన్ అభినందించారు.

## కస్తూరిబా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో 18 ఖాళీల భర్తీ

-సెప్టెంబర్ 3 నుంచి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02

ములుగు జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బందారుపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ఖాళీగా ఉన్న 18 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ములుగు జిల్లా వాసులై ఉండాలని పేర్కొన్నారు. బందారుపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ప్రధాన వంటమనిషి పోస్టు ఒకటి, వెంకటాపూర్ కస్తూరిబా విద్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గోవిందరావుపేట కస్తూరిబా విద్యాలయంలో నైట్ వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, సహాయ వంటమనిషి పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ఏటూరునాగారం కస్తూరిబా విద్యాలయంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి, మంగపేటలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కన్నాయిగూడెంలో డే వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది, సహాయ వంటమనిషి, ఏఎన్ఎం పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని వివరించారు. వాజేడులో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, వెంకటాపురంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏఎన్ఎం శిక్షణ ధ్రువపత్రం కలిగి ఉండాలన్నారు. ప్రధాన వంటమనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. నైట్ వాచ్ వుమెన్, డే వాచ్ వుమెన్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గుర్తింపు పొందిన భద్రతా సంస్థలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. సహాయ వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు. అభ్యర్థులు సెప్టెంబర్ 3 నుంచి 10వ తేదీ మధ్య సంబంధిత మండల కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు బాలికల విద్యాభివృద్ధి అధికారి బి. రజితను 9666294715 నంబరులో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

కామారెడ్డి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో బుధవారం స్మార్ట్రేషన్ కార్డు లు ను సర్పంచ్ ఉప సర్పంచ్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లో సర్పంచ్ , ఉప సర్పంచ్ పాలక వర్గ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు సిద్ధిపేట క్రీడాకారుల ఎంపిక

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):



ఆర్చరీ జూనియర్ విభాగంలో సిద్ధిపేట జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం నిర్వహించిన జూనియర్ బాలబాలికల ఆర్చరీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్న సిద్ధిపేటకు చెందిన చిరుకోటి నరేందర్ రెడ్డి కుమార్తె రశ్మిత రెడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలం జంగపల్లికి చెందిన హేమంత్ రెడ్డి ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఆర్చరీ పోటీల్లో ఇండియన్ రౌండ్ విభాగంలో హేమంత్ రెడ్డి జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించగా, రికర్వ్ విభాగంలో రశ్మిత రెడ్డి రజత పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ప్రతిభతో సిద్ధిపేట జిల్లాకు మరోసారి క్రీడా రంగంలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవిశంకర్, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట కోచ్ క్రాంతి కుమార్ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రశ్మిత రెడ్డి, హేమంత్ రెడ్డిలను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, కోచ్‌లు, స్నేహితులు అభినందించారు. క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ సిద్ధిపేట జిల్లాకు పేరు తీసుకు రాగలరని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ తాజా మాజీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి తన కుటుంబ సమేతంగా తిప్పర్తి మండలం సీలార్ మియా గూడెంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలువేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని తోపుచర్ల గ్రామంలో వైఎస్ఆర్ అభి మానులు వల్లపుదాసు దేవయ్య, యేసు ఆధ్వర్యం లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్.మౌలాలి మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహానేత వైఎస్ఆర్ అని ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, 108,104వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆయన సేవలను గుర్తు చేస్తున్నాయి. మహానేత గతించి 17ఏళ్లు గడిచినా తెలుగు ప్రజలు మరువలేని, మరిచిపోలేని మహానాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి. అన్నారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ అఖిల్, షేక్ యూనూస్, లతో పాటు తోపుచర్ల ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, నన్నేబోయిన లింగయ్య, మీసాల నాగేందర్, కంపసాటి కనకయ్య యాదవ్, రాచూరి యాదయ్య, వల్లపుదాసు జనార్ధన్, వల్లెపు కోటేష్, బొప్పని లక్ష్మయ్య, బొమ్మపాలెం ఎల్లయ్య, మంగ నాగరాజు, రాచూరి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్పేట ఎంపీడీవోగా దయానంద్ బాధ్యతలు స్వీకరణ దయానంద్

(తెలంగాణ పత్రిక) బొంరాస్పేట:



బొంరాస్పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) దయానంద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కేశంపేట మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై బొంరాస్పేట ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన దయానంద్‌కు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

-సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డిలి

-కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తాంలి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట, సెప్టెంబర్ 2లి



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని భారీగా అప్పులపాలు చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి విమర్శించారు. బుధవారం సూర్యాపేటలోని విద్యానగర్‌లో తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతుభరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఉద్యోగాల భర్తీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, పెన్షన్ల పెంపు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద రోగులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని వేణారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు తమ పదేళ్ల పాలనలో చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు కార్యక్రమాల్లో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తాయని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్ బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు, పందిరి మల్లేష్‌గౌడ్, రమాదేవి, నకిరేకంటి వెంకన్న (కేకే), వెన్నపెందర్ నాయుడు, బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల మాటలు.. బాకీల మూటలు







-హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

-నంగునూరు, రాజగోపాల్‌పేట, సిద్ధన్న పేట గ్రామాల్లో 'బాకీ కార్డుల' పంపిణీ

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంతో పాటు రాజగోపాల్‌పేట, నంగునూరు, సిద్ధన్నపేట గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వ హామీలపై ప్రజలకు వివరించారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచి సనాదుల బాల పోచయ్య ఆధ్వర్యంలో ఉపసర్పంచి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజగోపాల పేటలో నాయకులు రంగు రాజుగౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, ఇ. జారుద్దీన్, బాలచారి, కనకరాజు, జనార్ధన్, మధు, బాలరాజు, బిక్షపతి, మల్లేశం, ఖలీల్ పాషా బాకీ కార్డులను ప్రజలకు అందజేశారు. సిద్ధన్నపేటలో నంగునూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి మల్లేశం, నాయకులు కత్తుల జనార్దన్ రెడ్డి, పులగూర్ల కనకా రెడ్డి, బండి ప్రశాంత్, వంగర మల్లారెడ్డి, డాకూరి కోటేశ్వర్ రెడ్డి, బొల్లు సంపత్, తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశకు గురి చేస్తోందని విమర్శించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా కింద రూ. 1.02 లక్షలు బాకీ ఉన్నాయని పేర్కొన్నారు. వరి పంటకు ఎకరాకు రూ. 500 బోనస్ హామీ మేరకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామన్న హామీలను కూడా అమలు చేయాలని కోరారు. మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ. 4 వేల పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ. 6 వేల పింఛన్ ఇస్తామన్న హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం హామీని కూడా అమలు చేయాలని కోరారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల విద్యకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. హామీలు అమలు చేయక పోతే రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని చెప్పారు.

# డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిలను నెల రోజుల్లో పూర్తిగా వసూలు చేయాలి

-డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తులను గుర్తించి, రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు చేపట్టాలి

-బకాయిల వసూళ్లకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

-తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలి

-డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )





డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వం పొందాల్సిన బకాయిలను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సదరు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని సూచించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లకు సంబంధించి తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత రైస్ మిల్లర్ల ఆస్తుల వివరాలను పూర్తిస్థాయిలో గుర్తించి, బకాయిల రికవరీకి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించి, డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి మొత్తం బకాయి మొత్తాన్ని నెల రోజుల్లోగా పూర్తిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులో చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపు, రికార్డుల పరిశీలన, బకాయిల నిర్ధారణ తదితర అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులో బకాయిల వసూళ్లు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్ , జాతోత్ సురేష్ వ్యక్తులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి, ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి చర్యలు

**-ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

కామారెడ్డి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని సామాన్య ప్రజల నుంచి నేరుగా సమస్యలను విన్నారు. వివిధ ప్రాంతాల నుంచి గాంధీ భవన్‌కు వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ సలహాదారు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను మహమ్మద్ అలీ షబ్బీర్ ఓపికగా విని, సంబంధిత అధికారులు, శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకు ప్రభుత్వం వెళ్లడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, వృద్ధులు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం.. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం. ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా బాధ్యత. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. గాంధీ భవన్‌లో జరుగుతున్న 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోంది. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల మాటే ప్రభుత్వానికి ప్రాధాన్యం -- ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అనే నినాదంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**-సెప్టెంబర్ 4లోగా 3,408 ఇళ్ల ప్రతిపాదనలు పంపాలి**

**-కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**

కామారెడ్డి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి మండల స్థాయి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి అధికారులు తమకు కేటాయించిన 3,408 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలను సెప్టెంబర్ 4వ తేదీలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే రెండో విడతలో మంజూరైన 1,704 గృహాలకు వెంటనే మార్కౌట్ ఇవ్వడంతో పాటు, లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలో మంజూరైన ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ ఎన్.వై. గిరి సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని సకాలంలో అందిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుని సొంతింటి కలను సాకారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (గృహములు), ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

**-బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ డిమాండ్.**

**-బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి సూటి ప్రశ్న.**

తెలంగాణ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 2.






సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఘట్కేసర్ లో జన్మించిన సంఘం లక్ష్మీబాయి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు, మహిళా కళాశాలలు, మహిళ వసతి గృహాలు, నిర్వహించిన విద్యావేత్త, తొలి మహిళా పార్లమెంట్ సభ్యురాలు, సంగం లక్ష్మీబాయి పేరు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాలని, డిమాండ్ చేస్తున్నామని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, తెలంగాణ ఉద్యమ నాయకురాలు అయిన ఆమెకు గుర్తింపు తీసుకురావాలి బీసీ కులాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సంగం లక్ష్మీబాయి పేరుమీద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని, ఆమె విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నామకరణం కోసం కాదని శాశ్వతంగా గుర్తింపు ఉండడం కోసమని భేరి పేర్కొన్నారు. భేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర బీసీ సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం, బీసీ కుల సంఘాల రాష్ట్ర గౌరవ ముఖ్య సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, బీసీ కుల సంఘాల రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కొంటు సుమన్, ఉప్పల్ అధ్యక్షులు ఎంవిఎస్ నాయక్ , అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ , బిహెచ్ఈఎల్ అధ్యక్షులు కీర్తి కుమార్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గండి మైసమ్మ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ , పులి రాజేందర్ , నోముల ప్రవీణ్ కుమార్ , కొల్చారం అధ్యక్షులు మురళీధర్ , గజ్వేల్ అధ్యక్షులు ఇస్మాయిల్ , శ్రీకాంత్ రెడ్డి , సిద్ధార్థ ముదిరాజ్ , శీను పటేల్ , బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పద్మశాలి రాష్ట్ర నాయకులు సత్యం నేత, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువ నాయకులు శివకుమార్, రాష్ట్ర రజక సంఘం నాయకులు కిరణ్, మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## పాఠశాల స్వచ్ఛ కార్మికులకు 10,000 కనీస వేతనం ఇవ్వాలి: ఎంఈఓకు సీఐటీయూ వినతి

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 2



దమ్మపేట: పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులకు (స్వచ్ఛ మిత్రలకు) నెలకు ?10,000 కనీస వేతనం చెల్లించాలని, తక్షణమే వారికొక నిర్దిష్టమైన జాబ్ చార్ట్ నిర్ణయించి, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దమ్మపేట మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) జగపతికి సీఐటీయూ బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ... పాఠశాలల్లో స్వచ్ఛ మిత్రల పేరుతో పనిచేస్తున్న మహిళా కార్మికుల పట్ల పాలకులు, యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. కేవలం శానిటేషన్ పనుల కోసమని నియమించుకొని, ప్రధానోపాధ్యాయులు రోజుకు 8 గంటల పాటు రకరకాల పనులు చేయించుకుంటూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

కనీస వేతనం ఒ బకాయిలు: స్వచ్ఛ కార్మికులకు ప్రతి నెల ?10,000 కనీస వేతనం నిర్ణయించాలి. పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి. 12 నెలల వేతనం: ఏడాదికి కేవలం కొన్ని నెలలు కాకుండా, పూర్తి 12 నెలలకు వేతనాలు చెల్లించాలి. నేరుగా ఖాతాల్లోకి: గౌరవ వేతనాన్ని ఏజెన్సీల ప్రమేయం లేకుండా నేరుగా స్వచ్ఛ మిత్రల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలి. పనిముట్ల సరఫరా: ఇచ్చే అరకొర ?3,000 వేతనంలోనే చీపుర్లు, ఫినాయిల్, బకెట్లు కొనుగోలు చేయడానికి డబ్బులు మినహాయించుకోవడం దారుణమని, పారిశుధ్య సామగ్రిని ప్రభుత్వమే ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన జాబ్ చార్ట్: గంటల తరబడి అదనపు పనులు చేయించుకోకుండా కార్మికులకు స్పష్టమై న జాబ్ చార్ట్ రూపొందించి అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు కొలూరి రామకృష్ణ, లీలా, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

కామారెడ్డి ,సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్-2026 పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్లకు నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, విచారణల పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో అర్హత లేని, మరణించిన లేదా ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5, 6 , 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత లేని లేదా మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటరు పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ప్రొ. డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హకీంపేట పాఠశాలలో హన్మంతు సార్‌కు ఘన వీడ్కోలు

తెలంగాణ పత్రిక హకీంపేట:



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ శ్రీ హన్మంతు సార్ పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ సార్, ఉపాధ్యాయ బృందం, హన్మంతు సార్‌తో కలిసి పనిచేసిన సహచర ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్ శ్రీమతి చెన్నమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. హన్మంతు సార్‌ను ఘనంగా సన్మానించి, పాఠశాలలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కూడా ఆయన అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం హన్మంతు సార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఉపాధ్యాయులు, సహచరులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

కామారెడ్డి, సెప్టెంబర్ 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, వెయ్యి రోజులలో హామీలు అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు. పాలనలో కాంగ్రెస్ విఫలమైందని కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. 420 హామీలను పేర్కొంటూ 420 ఫీట్ల ఫ్లెక్సీలు ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ముద్రించిన 420 ఫీట్ల ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు గోవిందా అంటూ పాటలు పాడి నిరసన వ్యక్తం చేశారు. గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర రాష్ట్రాల సీఎంలను తీసుకొచ్చి ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చారని, ఇవన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. 100 రోజులు కాదు 1000 రోజులైనా హామీలు అమలు చేయలేదు కాబట్టే కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారని విమర్శించారు. రైతులు, పేద ప్రజలు, ఇతర వర్గాలకు మేలు జరిగింది కేసీఆర్ హయాంలోనేనని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ సర్పంచులు సైతం యూరియా కోసం రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు కేసీఆర్ కరెంట్ ఇస్తే ఈ ప్రభుత్వం 10 గంటలు కూడా ఇవ్వడం లేదని వారన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక ):

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత కరెంట్ ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లో చిరస్థాయిలో నిలుస్తాయని పేర్కొన్నారు. జగిత్యాలలో ఇందిరమ్మ కాలనీని మంజూరు చేసింది వైస్సార్ అని అన్నారు. జగిత్యాలలో అర్బన్ హౌసింగ్ కాలనీలో వైఎస్ 2008 లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే అక్కడ కరెంట్





కనెక్షన్ తీసుకున్నది 2009 వరకు ఒకరు మాత్రమే అని 2014 వరకు పదుల సంఖ్యలో మాత్రమే 2020 వరకు 170 మంది 2024 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలకు 36 కోట్లు మంజూరుతో ప్రజల్లో ఆశ చిగురించి 2026 లో 3500 మంది విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ వాసులకు రేవంత్ సర్కార్ పూర్తి భరోసా కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో దాదాపు అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య గిరి నాగ భూషణం బండ శంకర్ ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పిసిసి సేవాదళ్ సెక్రెటరీ ముఖేష్ కన్నా డీసీసీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ రేపల్లె హరికృష్ణ డీసీసీ కార్యదర్శి పులి నర్సయ్య కూసరి అనిల్ బాలముకుందం తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):

సారంగాపూర్ మండల్ (రేచపల్లి) లచ్చనాయక్ తండా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేశారు. 20 లక్షల నిధులతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి మదన్ మోహన్ డీఎల్పీఓ విమల ఎంపీడీఓ నీరజ, తహసీల్దార్ వాహిదోద్దీన్ ఎంపీవో సలీం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్ సర్పంచ్లు గడ్డం గంగారాం సర్పంచ్‌లు బాస మహేష్ మ్యాకల శేఖర్ కొలపాక రాధరాజు చెకూట అరుణశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు మండలంలో భారత రాష్ట్ర సమితి మహా ధర్నా

**-1000 రోజుల కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్.**
**-మహిళా లోకాని కి 2500 రాక పాయె.**
**-కొత్త పింఛన్ల కోసం అప్లికేషన్ ల డేట్ లు పొడిగింపు తోనే సరి.**
**-వృద్ధులు 4000 పెన్షన్ వికలాంగుల పెన్షన్ 6000 కోసం ఎదురుచూపులు.**
**-పేరుకే 500 రూపాయల గ్యాస్ పథకం. అంతా డొల్ల.**
**-పెళ్లి కూతురుకి తులం.బంగారం రాక పాయె.**
**-రైతుబంధు రాకపాయె**
**-రైతు బీమా లేక పాయె.**
**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి.**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు.**

పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక)! ప్రతినిధి పున్నం సారయ్య

భారత రాష్ట్ర సమితి పార్టీ,ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ 1000 రోజులు ధగా పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో 420 అడుగుల కాంగ్రెస్ అమలు కాని హామీల ఫ్లెక్సీలో ముద్రించి పార్టీ శ్రేణులతో ధర్నా తొర్రూరు పట్టణ కూరగాయల మార్కెట్ దగ్గర తొర్రూర్ పెద్దవంగర రాయపర్తి మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిండా ముంచిందని, ఒక్క ఫ్రీ బస్ తప్ప ఏ హామీ నీ అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆరోగ్యానికి అమలు సంతకాలతో కూడిన బుక్ లెట్ ను ప్రజలకు చూపించారు. మహిళలకు 2500 వృద్ధాప్య వితంతు పెన్షన్లు నెలకు 4000 వికలాంగుల పెన్షన్లు 6000 ,500లగ్యాస్,సిలెండరీని,,పెళ్లికూతురుకు తులం బంగారం అందిస్తానని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో కుర్చీ నెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. రైతులకు రైతుబంధు రాకపోయే రైతు బీమా లేకపాయ కాలువలలో సాగునీరు తేవడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రిని, మోసపూరిత ప్రజాపాలనను ఎండగట్టాలని దయాకర్ రావు ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి ప్రజల ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వరుసగా వారం రోజులలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పరిపాలనపై బిఆర్ఎస్ పార్టీశ్రేణులు,పోరాడాలని ఇంకాఆరు, రోజులపార్టీ, కార్యక్రమాల, కార్యాచరణపై కార్యకర్తలకు నాయకులకు, ఎర్రబెల్లి .దయాకర్, రావు, దిశానిర్దేశం, చేశారు. ప్రతి మండలంలోని, పార్టీశ్రేణులు, సమన్వయంతోపనిచేస్తూ, ప్రతిగ్రామంలో, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు,సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఒమ్ము చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆరాచకపాలనను ప్రజలలోకి కార్యకర్తలు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టాలని, వచ్చే ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చే విధంగా పార్టీ కోసం,మన విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు పసుమర్తి సీతారాములు, రామిని (బిందు) శ్రీనివాస్, మంగపల్లి. శ్రీనివాస్, కుర్ర. శ్రీనివాస్, ప్రదీప్, రెడ్డి, చకిలేల. మణిరాజ్, కౌన్సిలర్లు, బూసాని. ఉప్పలయ్య జయమ్మ, తూర్పాటి .రవి, పేర్ల. జంపా , మాడుగుల. భవాని లత, కర్నే .నాగరాజు, పద్మ కిషన్ నాయక్, చకిలేల అలివేణి నాగరాజు, పెద్దవంగర మండల పార్టీ నాయకులు రాయపర్తి మండల నాయకులు, 3 మండలంలోని సర్పంచులు కార్యకర్తలు ముఖ్య నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ, ప్రజాప్రతినిధులుమొదలగువారు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ప్రజా పాలనలో రామవరం పరిరక్షణ కమిటీ వినతులు

కొత్తగూడెం ఆర్.సి / రామవరం, సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక):

కార్పొరేషన్ ప్రజా పాలన కార్యక్రమంలో రామవరం పరిరక్షణ కమిటీ సభ్యులు పలు వినతులు అందించారు. రామవరంలోని 15వ డివిజన్‌లో జాతీయ రహదారి పక్కన సెవెన్ నంబర్ ప్రాంతంలో కార్పొరేషన్ చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనుల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఆటంకంగా నిలిచాయని, వాటిని తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి డ్రైనేజీ నిర్మాణం చేస్తూ స్తంభాలను మధ్యలోనే వదిలేయడం వల్ల రాబోయే రోజుల్లో చెత్త పేరుకుపోయి ప్రజాధనం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక డ్రైనేజీ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు నీటి తాకిడికి





కోతకు గురైతే భయానక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వ అధికారులు ముందుచూపుతో చర్యలు తీసుకుని ప్రజల ప్రాణనష్టం జరగకుండా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. అంతేకాక డ్రైనేజీ నిర్మాణంలో తొలగించిన చెట్లకు బదులుగా మొక్కలను ఇస్తే, వాటిని నాటి మొక్కల దత్తత మహోత్సవ కార్యక్రమంలో చూపిస్తామని, ఎన్ని మొక్కలు ఇస్తే అన్ని మొక్కలు నాటుతామని లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదా సీతారాం మోహన్, చంద్రశేఖర్, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా తదితరులు వినతి పత్రాలు అందించారు.

## కోలూర్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





తానూర్:02సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని కోలూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ మాధవరావు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఉప సర్పంచ్ శిలా బాయి, వార్డు సభ్యులు,కార్యదర్శి దత్త,జిపిఓ నరేష్, డిలర్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల కార్యవర్గం ఎన్నిక

**-వైఎస్సార్ జయంతి వేడుక**



తానూర్:02సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ మండల కార్యవర్గాన్ని బుధవారం నియమించినట్లు తానూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండ్లిక్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ వచ్చె ఎన్నికలు కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు తమ పైన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల్లో చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు వైఎస్సార్ వర్ధంతి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియాకు రైతన్న తిప్పలు.. క్యూలైన్లో చెప్పులు

**-కార్యాలయ భవనాల నీడ పట్టుకు పడిగాపులు**
**-సొసైటీల వద్దనే ఇలా పడిగాపులు పడాల్సి వస్తుందంటున్న రైతులు**
**-సర్వర్ రాక ఈ పాస్ మిషన్ పనిచేయక నానా తిప్పలు**



పాపన్నపేట, సెప్టెంబర్ 02:(తెలంగాణ పత్రిక)

యూరియా కోసం రైతన్నలు తిప్పలు పడుతూనే ఉన్నారు. ఒక్క యూరియా బ్యాగ్ కోసం రోజంతా తిండి తిప్పలు, పనులు మానుకొని నానా పాట్లు పడుతున్నారు. తాజాగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చెప్పులు ఇలా క్యూలైన్ లో పెట్టి కార్యాలయ భవనాల నీడ పట్టుకు పడిగాపులు కాస్తున్నారు. రైతును రాజును చేస్తామని చెబుతున్న ప్రభుత్వాలు యూరియా కోసం ఇలా క్యూలైన్ లో నిలబెట్టి బికార్లను చేస్తారా అని రైతులు ఆగ్రహిస్తున్నారు. సొసైటీల వద్దనే ఇలా పడి కాపులు పడాల్సి వస్తుందని.. ప్రవేట్ డీలర్ల వద్ద ఇంత ఇబ్బంది లేదని వాపోతున్నారు.యూరియా కోసం రైతన్నలు ఇలా తిప్పలు పడకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# చింతలు తీర్చే చింతగుట్ట 'హనుమాన్'







-అహోరాత్ర యాగం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
-నేటి నుంచి ఐదు రోజుల పాటు సర్వసూక్త, గరుడ, మహా మన్యుసూక్త యాగాలు
-ఒకే శిలపై అరుదైన గరుడ, హనుమాన్ విగ్రహాలు
-ప్రత్యేక ఆకర్షణగా 74 అడుగుల హనుమాన్, పది అడుగుల గరుడ విగ్రహాలు
-వేల ఏళ్ల చరిత్రకు ఆనవాళ్లు లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహం, పాదముద్రలు

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి చింత గుట్ట గరుడాంజనేయ స్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న అహోరాత్ర సర్వసూక్త, గరుడ, మహా మన్యుసూక్త యాగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే యాగ మహోత్సవాలు 7వ తేదీన మహా పూర్ణాహుతితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానుండటంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం హనుమాన్ దీక్షలు, గోపూజ, గిరి ప్రదక్షిణ, యాగశాల పూజ, దేవతా ఉపాసన తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో దేవతా సూక్తాలతో అగ్నిహోత్రం, నిత్యపూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించనున్నారు. వేద పండితులు జంధ్యాల రాజేశ్వరశాస్త్రి పర్యవేక్షణలో వైదికులు అహోరాత్ర యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తలు బెజగామ నర్మద, రవీంద్ర ప్రసాద్ తెలిపారు. వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ యాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని వారు కోరారు. తిమ్మాయి పల్లి, బందారం, కోనాయిపల్లి గ్రామాల శివారులోని చింతగుట్టకు పురాతన ప్రాశస్త్యం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని అంజనాద్రిగా పిలుస్తున్నారు. చింత గుట్టపై పూర్వకాలంలో మునులు తపస్సు చేసినట్లు స్థానికంగా విశ్వాసాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే రాతి శిలపై గరుడుడు, హనుమంతుడి రూపాలు ఉండటం ఈ క్షేత్రం ప్రత్యేకతగా చెబుతున్నారు. బండ దొరికేలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ఉన్నట్లు తెలిపారు. పూర్వకాలంలో ఇక్కడ నిత్య పూజలు జరిగేవని ఆగమ శాస్త్ర నిపుణులు జంధ్యాల రాజేశ్వర శాస్త్రి వివరించారు. గుట్టపై 18 అడుగుల నాగమ్మ విగ్రహ అవశేషాలు, బండపై పాద ముద్రలు కూడా ఇప్పటికీ దర్శనం ఇస్తాయని తెలిపారు. అతి పురాతనమైన ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకున్న హైదరాబాద్‌లో స్థిరపడిన బెజ్జగామ నర్మద, రవీంద్రప్రసాద్ దంపతులు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేదమూర్తి జంధ్యాల రాజేశ్వరశాస్త్రి సూచనల మేరకు హనుమాన్ ఆలయాన్ని నిర్మించి, ఆలయ గోపురంపై 74 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దాని కింద పది అడుగుల గరుత్మం తుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు పోచమ్మ, మైసమ్మ, సీత, రామ, లక్ష్మణుల విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. 74 అడుగుల హనుమాన్ విగ్రహం ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆలయ ప్రాంగణంలో వందల సంవత్సరాల క్రితం సహజసిద్ధంగా వెలసిన పొన్నం చెట్టు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా ఆలయ ప్రాంగణంలో ఈ వృక్షం వెలసిన విషయాన్ని భక్తులు దైవిక సంకేతంగా భావిస్తున్నారు. సనాతన సంప్రదాయంలో పవిత్ర వృక్షాలను దైవ స్వరూపంగా భావించి పూజించే ఆచారం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పొన్నం చెట్టును కూడా భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ చెట్టుకు తమ మనసులోని కోరి కలను పసుపు వస్త్రంలో ముడుపు కట్టి మొక్కుకుంటే ఆంజనేయస్వామి అనుగ్రహంతో కోరికలు నెరవేరు తాయని భక్తుల్లో విశ్వాసం ఉంది. ఆలయానికి వచ్చే భక్తులు పొన్నం చెట్టు వద్ద ప్రత్యేకంగా మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. చింత గుట్ట గరుడాంజనేయ స్వామి ఆలయంలో జరగనున్న అహోరాత్ర యాగంతో ఐదు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. యాగశాల పూజలు, అగ్నిహోత్రాలు, ప్రత్యేక అర్చనలు, గోపూజ, గిరి ప్రదక్షిణ తదితర కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొననున్నది. ఈ నెల 7వ తేదీన నిర్వహించే మహా పూర్ణాహుతితో యాగ మహోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి.







# వైఎస్సార్ సంక్షేమ పథకాలు చిరస్మరణీయం

-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పీసీసీ కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల అవసరాలను గుర్తించి వైఎస్సార్ అనేక నూతన




సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో మరే ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు, నేటి ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త పథకాల ను అమలు చేస్తూ వైఎస్సార్ నిజమైన వారసుడిగా నిలుస్తున్నారని యాదగిరి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తోందని తెలిపా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యక`ర్తలు పాల్గొని వైఎస్సార్ సేవలను స్మరించుకు న్నారు.

## కల్వకుర్తిలో వైఎస్ఆర్ కు నివాళులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 02



కల్వకుర్తిలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు కొల్లోజు రాజేష్ కుమార్, పసుల రమాకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాయకులు బాలు నాయక్, దామోదర్ రెడ్డి,బంగారి, సోఫి, రేష్మ,ముత్యాలు, జహంగీర్, భాస్కర్,ముక్తాదర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## తోట వీరయ్య దశదిన కర్మలకు హాజరైన బడే నాగజ్యోతి

మంగపేట, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):



పాలయిగూడెం గ్రామానికి చెందిన మంగపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ తండ్రి తోట వీరయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం పాలయిగూడెం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హాజరయ్యారు. తోట వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తోట రమేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తోట వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని బడే నాగజ్యోతి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, జగదీష్, ఈసం రామ్మూర్తి, మాదారి రామన్న, పద్మారావు, రఘుపతి, చల్లగురుగుల తిరుపతి, జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల రమణ, మైనార్టీ సీనియర్ నాయకులు భుట్టో, గూడ ఎల్లారెడ్డి, పంజాల సత్యం, గాజర్ల రాము, నాగ, గోపి, కొమరం చంటి, సుధీర్, మంచాల నాగేంద్రబాబు, బియ్యని శ్రీను, సాయి, రాజు, భూపతి రాజు, బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొమరం సిద్ధు, సామాజిక మాధ్యమాల కార్యకర్తలు బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, గంధం కిషోర్, ఎల్‌పీ లక్ష్మీనారాయణ, చిట్యాల నరేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు

-కార్యాలయానికి ఆలస్యంగా హాజరు.. ప్రజలకు తప్పని ఎదురుచూపులు

ముధోల్:02సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):




మండల కేంద్రంలోని ముఖ్య శాఖ రెవెన్యూ కార్యాలయంలో కొందరు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిర్ణీత సమయానికి కార్యాలయానికి హాజరు కాకపోవడంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పింఛన్ల కోసం ఆదాయ ధ్రువీకరణ పత్రాలను కచ్చితంగా కావడంతో ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి బారులు తీరుతున్నారు. అదేవిధంగా భూ సమస్యలు, తదితర ధ్రువపత్రాలు,ఇతర రెవెన్యూ సేవల కోసం దూర ప్రాంతాల నుంచి కార్యాలయం వద్ద పడి గాపులు పడుతున్నారు.అయితే 10 గంటలకు కార్యాలయానికి హాజరు కావలసిన అధికారులు,సిబ్బంది అరగంట పైన ఆలస్యం కావడంపై రోజంతా తహసిల్దార్ కార్యాలయంలోనే ఉండాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నా రు.ప్రభుత్వ ఉద్యోగులకు సమయ పాలన తప్పనిసరి అయినప్పటికీ.. కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన రెవెన్యూ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించ కుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన నాయకులు



ఆళ్లపల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. వైఎస్సార్ లేని లోటు నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని, ఆయన అందించిన సుపరిపాలన, ప్రజా సంక్షేమమే నేటి నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వైఎస్సార్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు సుతారి రమాదేవి, పాయం రామ నరసయ్య, మోకాళ్ల చంద్రశేఖర్, పాయం సూర్యకాంతం, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడిగ సమ్మయ్య, సుతారి కృష్ణ, తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి చిరంజీవి, గొగ్గెల కాంతు, తాటికొండ వెంకటాచారి, కొలగాని శ్రీకాంత్, ఆరేళ్ల వేణు, ఇందు కుమార్, కీసరి లాలు, మహిళా నాయకురాలు సునీత, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజీనామా చేయాలి

-యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):



ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజలకు దూరంగా ఉంటున్నారని, ఆయన తన పదవికి రాజీనామా చేయాల ని డిమాండ్ చేస్తూ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి పీసీసీ కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని రూ. 24.244 కోట్లు ఖర్చు చేశారని, ఆ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేయడాన్ని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించిన భూములు తిరిగి ప్రభుత్వ అధీనంలోకి వస్తాయనే భయంతోనే 22ఏపై ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణ ప్రజల కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. హరీశ్‌రావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు ధర్నాలకు దిగడం ద్వారా బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న సంబంధాలు బయటపడ్డాయని అన్నారు. గతంలో 22ఏకు మద్దతు తెలిపిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇప్పుడు అదే అంశంపై ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని రాజకీయ కుతంత్రాలు చేసినా తెలంగాణ ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని యాదగిరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.

## ఓదెలలో ఘనంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

ఓదెల సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక



ఓదెల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్యాల ప్రదీప్ కుమార్ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు, మరియు ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నరు మరియు ఓదెల మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, తీర్థాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేరుకు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, మేకల రవి, శాతర్ల కుమార్, తిరుపతి, రామినేని శివ, కృష్ణ, శివప్రసాద్, అనిల్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# మహానేత వైఎస్సార్ ఆశయాలే స్ఫూర్తి

-ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్‌కుమార్

నంగునూరు, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):

మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలే తమకు స్ఫూర్తి అని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎం.డి. ఇమ్రాన్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సాదుల పవన్‌కుమార్, ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ.. వైఎస్సార్ గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు ఆరోగ్యం, విద్యా రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని



గుర్తు చేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వైఎస్సార్ చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమని అన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. వైఎస్సార్ భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సేవా స్ఫూర్తి నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం



కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నాయకులు, కార్యకర్తల నివాళి**

కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుట్టం రంగారెడ్డి, గట్లమల్యాల మాజీ సర్పంచ్ కర్ణకంటి రవీంద్ర, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సామ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బొల్లు సంజీవ్ యాదవ్, బడే అశోక్, నవీన్, సోప్పరి రాజ్‌కిరణ్, శంకరయ్య, సదానందం, మహేష్, శేఖర్, భాను, రాజు, శివ, బాబు, పాలపు కనకయ్య గౌడ్, అభినయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# తొర్రూరులో ఉద్రిక్తత.. బీజేపీ శ్రేణులపై లాఠీచార్జ్







పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి

పున్నం సారయ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. తొర్రూరులో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న విజయోత్సవ కార్యక్రమాలను నిరసిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే బీజేపీ కార్యకర్తలు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. అనంతరం పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పెద్ద సంఖ్యలో బందోబస్తు నిర్వహించారు. ఉదయం నుంచే కాంగ్రెస్ విజయోత్సవ కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను పురస్కరించుకుని విజయోత్సవాలు నిర్వహిస్తుండగా.. అదే సమయంలో బీజేపీ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంతో తొర్రూరులో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం తొర్రూరులో పోలీసులు భారీ బందోబస్తు కొనసాగిస్తున్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ క్రీడా పోటీలను తిలకిస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆటలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు పార్టీ కార్యాలయ ఆవరణలో స్వర్గీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, కొద్దిసేపు మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ముఖ్యంగా రైతుల కోసం ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వైయస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ



చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ బంగ్లా రాజు గౌడ్, ఎండి తాహెర్ మండల కార్యదర్శులు గుర్రం రాజు గౌడ్ టేకుమల్ల ప్రవీణ్, శనిగరపు నరేష్ వర్మ, ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ ఏఎంసి డైరెక్టర్ గంగరాజు గౌడ్, ఫాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ శనిగరపు శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల వెంకటి చెరాల పవన్ గౌడ్ చంద్ర శేఖర్ గౌడ్ గుడికాడి కుమార్ బాలయ్య తో పాటు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని వైయస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం

గురువారం
సెప్టెంబర్ 03 2026
కరీంనగర్



# నిషేధిత గంజాయిని కారులో తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 01.09.2026న ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి భద్రాచలం, మణుగూరు, ఏటూరునాగారం మీదుగా షిర్డీకి టాటా నెక్సాన్ కారులో భార్యాభర్తలు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఉన్నతాధికారుల అనుమతితో అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి గొల్లగూడెం గ్రామ శివారులోని సీతారాం కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఓడి30 జు 0342 నంబర్ గల టాటా నెక్సాన్ కారును ఆపి తనిఖీ చేయగా, కారు వెనుక డిక్కీలో అక్రమంగా తరలిస్తున్న 40 కిలోల 560 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.



20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా:**

అరబిందో బిశ్వాస్, తండ్రి రతన్ బిశ్వాస్, వయస్సు 33 సంవత్సరాలు, కలిమెల పోలీస్ స్టేషన్ పరిధి, మల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం.సుప్రియ బిశ్వాస్, వయస్సు 26 సంవత్సరాలు, అరబిందో బిశ్వాస్ భార్య. విచారణలో వారు కలిమెలలోని సాలబాగ్ గ్రామానికి చెందిన హరిశ్చంద్ర మిస్త్రీ, సుశాంత్ మండల్ అనే ఇద్దరి వద్ద నుంచి గంజాయిని తీసుకుని, షిర్డీలోని రోహిత్ యాబిన్ అనే వ్యక్తికి సరఫరా చేసేందుకు వెళ్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అశ్వాపురం ఎస్ఐ రాజేష్ ఫిర్యాదు మేరకు అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్‌పై కూడా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

బుధవారం 2 సెప్టెంబర్ 2026 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ( డి ఎన్ హెచ్ ఓ) డాక్టర్ తుకారామ్ రాథోడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏటపాక మండలం, గొస్సగుప్ప గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహానికి చెందిన విద్యార్థులకు సంబంధించిన ఘటన నేపథ్య ంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవసతి గృహంలో జ్వర కేసులు నమోదైన నేపథ్యంలో, మలేరియా నివారణ చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ వైద్య శిబిర సిబ్బంది క్లోరోక్విన్ మాత్రలు అందించారు. అనం తరం మొత్తం 52 మంది వసతి గృహ విద్యార్థులను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ 52 మంది విద్యార్థుల్లో 9 మందికి మాత్రలు తీసుకున్న అనంతరం దుష్ప్రభావాలు ఆందోళన లక్షణాలు కనిపించాయి. జమున అనే విద్యార్థినిని ఆసుపత్రికి తీసుకురాగానే మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మిగిలిన విద్యార్థుల ను ఆసుపత్రి వైద్య బృందం పరీక్షించి, చికిత్స అందిస్తూ పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. అనంతరం డిఎన్హెచ్ఓ ప్రయోగశాల సాంకేతిక నిపుణులు, ఎంపీహెచ్డబ్ల్యూ లు ఎంప్టీలు సూపర్‌వైజర్లు (ఎస్ యు ఓం)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పర్యవేక్షణ నిర్వహణపై చర్చించారు. ఆర్డిటిపరీక్షల్లో మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణైన కేసులకు తప్పనిసరిగా రక్తపు స్మియర్ (బిఎస్) నమూనాలు సేకరించి, నిబంధనల ప్రకారం జిల్లా రాష్ట్ర స్థాయి ప్రయోగశాలల్లో క్రాస్ వెరిఫికేషన్ కోసం పంపాలని సిబ్బందిని ఆదేశించారు. పోషకాహార వారోత్సవాల రెండో రోజు సందర్భంగా డీఎంహెచ్వో సమతుల్యమైన పోషక విలువలతో కూడిన ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. అవసరమైన పోషకాలు తగిన మోతాదులో తీసుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అలాగే, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాలపై కూడా సమీక్ష నిర్వహించారు. నేత్రదానం ప్రాముఖ్యత, దాని ద్వారా చూపు పునరుద్ధరణకు కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పై ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, సమాజంలో క్రమం తప్పకుండా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఎంహెచ్వో అన్ని శాఖల సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ తోపాటు అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (గిరిజన) డాక్టర్ సైదులు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ భద్రాచలం వారు పాల్గొని సమీక్షా చెయ్యడం జరిగింది. ఇందులో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు సబ్ యూనిట్ అధికారులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొమిర గ్రామంలో సన్రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఓదెల సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని పెద్ద కొమిర. గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కరీంనగర్ సన్రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ సర్పంచి గోలి లింగారెడ్డి మరియు ఉపసర్పంచి మూల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు డాక్టర్ రవళి సమక్షంలో వైద్య బృందం సుమారు 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సేవలందించారు ఈ శిబిరంలో ఈసీజీ ఆర్బీఐ షుగర్ కీళ్ల నొప్పులు బిపి తదితర పరీక్షలు మరియు సాదరణ వైద్య పరీక్షలు చేశారు రోగుల నుంచి రక్తం నమూనా సేకరించి పలు పరీక్షలు నిర్వహించారు ఈ



సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రోగులను పరీక్షించి రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరం నిర్వహించినట్లు సర్పంచ్ లింగారెడ్డి ఉప



సర్పంచ్ సంపత్ రెడ్డి వైద్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సన్రైజ్ హాస్పిటల్, కరీంనగర్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కార్యదర్శి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తజనం



**-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 02

వంగూరు మండల కేంద్రంలో శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీ గెల్వలాంబ మాత ఆశీస్సులు వంగూరు ప్రజలందరిపై సదా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాలకు తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నకినమోని శేఖర్, వైస్ చైర్మన్ మురళీ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్, సుమన్, చక్రవర్తి, సురేష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు వ్యక్తిగత భద్రతపై అవగాహన



ముథోల్:02సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు వ్యక్తిగత భద్రత, క్రమశిక్షణపై అవగాహన కలిగి ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రేరణాత్మక, భద్రతా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాల కోసం కష్టపడి చదివేందుకు సమ యపాలన, క్రమశిక్షణ, ఆలోచన, ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత, సైబర్ నేరాలు,సోషల్ మీడియా వినియో గం పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మ, స్వరూప, గంగాధర్, రహమాన్, అశోక్, గణేష్, పవన్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**-జనసేన కార్యాలయంలో కేక్ కట్ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**




జగిత్యాల, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):

జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జగిత్యాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు మహిళలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకుడు బెక్కం జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు జనసైనికులు యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ స్ఫూర్తి అన్నారు. ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని యువత సామాజిక సేవలో మరింతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి జన సైనికులు మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘన నివాళులు



మిర్యాలగూడ ప్రతినిధి// సెప్టెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ లోని వైఎస్సార్ విగ్రహం వద్ద దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ, వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహానేత అని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజల కోసం వైఎస్సార్ చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల ఇంటి వద్దకే మరణ ధ్రువీకరణ పత్రం

-వినూత్న కార్యక్రమం చేపట్టిన సర్పంచ్



ఓదెల సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక

ఓదెల గ్రామ సర్పంచ్ వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల ఇంటి వద్దకే వెళ్లి మరణ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తూ. అందరి మన్నలను పొందుతున్న సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి ఈ సందర్భంగా ఇటీవల కాలంలో అనారోగ్యం తో మరణించిన అల్లం దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులకు సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రం బుధవారం మృతుని ఇంటి వద్దకే వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుని తల్లి దండ్రులు సత్తయ్య రజిత సోదరులు చందు సందీప్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం బాధలో ఉండగా సర్పంచ్ పాలకవర్గం కుటుంబ సభ్యులను పరామర్శించి వారే స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రం ఇవ్వడం చాలా బాగా అనిపించింది అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్,వార్డ్ సభ్యులు దూలం సదానందం మరియు అల్లం సతీష్,రామినేని రాయమల్లు,రాజీరు మృతుని బంధువులు పాల్గొన్నారు.

# ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం మాస్టర్ ప్లాన్



ఓదెల సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక

ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పునర్నిర్మాణం లో భాగంగా బుధవారం శ్రీ.శైల ఆలయ దర్శనం తెలంగాణ దేవాలయ శాఖ స్థపతి వల్లినయాగన్ తో కలిసి శ్రీశైల జగద్గురు డా. చెన్న సిద్దరామ పండితారాధ్య భగవత్పదులు ని మర్యాదపూర్వకంగా కలిసి ఓదెల మల్లన్న ఆలయం యొక్క మాస్టర్ ప్లాన్ను క్షుణ్ణంగా వివరించిన ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ ఈ.వో, ప్రధాన అర్చకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# జాతీయస్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం

-జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2

జిల్లా యువజన క్రీడల శాఖ అద్వర్యం లో జాతీయ క్రీడా దినోత్సవం గా మేజర్ ధ్యాన్ చాంద్ జన్మ దినమును పురస్కరించుకొని గత సంవత్సరం జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులను సన్మానించారు జమ్మూ కాశ్మీర్ లో జరిగిన అండర్ 17 ఎస్ జిఎఫ్ ఉషు జాతీయ స్థాయి క్రీడలో పాల్గొన్న అఖిలాండేశ్వరి మణిపూర్ లో జరిగిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ ఉషు జాతీయ స్థాయి క్రీడలో పాల్గొన్న శశిధర్ ని శాలువాతో సన్మానించి మెమొంటో డి ఈ ఒ చేతుల మీదుగా ప్రధానం చేశారు. జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన కోచ్ విక్రం ని అభినందిచారు ఈ కార్యక్రమం లో డిఈఒ మొండయ్య, డివై ఎస్ఒ అజ్మీరా రాందాస్, జిల్లా అగ్రి కల్చర్ అధికారి అఫ్జల్ బేగం, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ అధికారి దేవత ప్రభాకర్, వాలీబాల్ కోచ్ సంపత్, జగన్ వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం.. ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

## ఐఐటీ విద్యార్థులకు 100 స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని హిమంత బిశ్వ శర్మ నిర్ణయం

ఐఐటీ గువాహటి కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదని.. అసోంతో పాటు మొత్తం ఈశాన్య రాష్ట్రాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన సాంకేతిక, అభివృద్ధి సవాళ్లకు ఆధునిక పరిష్కారాలు కనుగొనడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే వేదికపై విద్యార్థుల మానసిక ఒత్తిడిని ఉద్దేశించి సీఎం హిమంత బిశ్వ శర్మ ఇచ్చిన సందేశం అందరినీ ఆకట్టుకుంది. జీవితం అనేది అందరి కంటే ముందుండాలనే పరుగుపందెం కాదని, ఒకవేళ అందరికంటే వేగంగా వెళ్లలేకపోయినా ఎవరూ వెనుకబడిపోయినట్లు భావించాల్సిన అవసరం లేదని విద్యార్థులకు హితవు పలికారు.

## కేసీఆర్ రాజీనామా చేస్తే.. రేవంత్ రెడ్డి తట్టుకుంటారా?

కేసీఆర్ లేకపోతే రేవంత్ రెడ్డికి అసలు ముఖ్యమంత్రి సీటు వచ్చేదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజీనామాలు కొత్త కాదని, గతంలో ఆయన రాజీనామా చేస్తే ఏకంగా ఢిల్లీయే వణికిపోయిందని గుర్తుచేశారు. ఢిల్లీ నాయకుల వీపు పగులుతుందనే తప్పని పరిస్థితిలోనే అప్పట్లో తెలంగాణ ఇచ్చారని వ్యాఖ్యానించారు. పూర్వ రంగంలో కేసీఆర్ రాజీనామా చేస్తే ఢిల్లీ నేతలే తట్టుకోలేకపోయారని, ఇప్పుడు కేసీఆర్ రాజీనామా చేస్తే సీఎం రేవంత్ రెడ్డి తట్టుకోగలరా అని కేటీఆర్ నిలదీశారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపూరిత పాలనపై బిఆర్ఎస్ నిరసన

-420 హామీలపై ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ
420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన





మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420హామీలను 420 అడుగుల ఫ్లెక్సీపై ముద్రించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలను హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్, ఎండి.మగ్దూం పాషా, ఎండి. మాజీద్,ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్, కుందూరు వీరకోటి రెడ్డి, అమరావతి సైదులు యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి







-ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి.
-మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 02:

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్తులో తాము చదివిన విద్యాలయానికి తిరిగి వచ్చినప్పుడు, తాము నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదగడం చూసి ఆనందించేలా వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జీసీడీఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారి మేనక, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

-కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ సీతారాం.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 02:

ములుగు కేంద్రీయ విద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి బాలవాటిక--1, బాలవాటిక--2, బాలవాటిక--3తో పాటు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రవేశాల కోసం సెప్టెంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సీతారాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించిన కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల నమోదు కొనసాగుతోందని పేర్కొన్నారు. అర్హత కలిగిన చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాల కోసం సెప్టెంబర్ 10న లాటరీ నిర్వహించి, 12న ప్రవేశ జాబితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 15 నుంచి 21 వరకు సీట్ల కేటాయింపు, ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసి, 23వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించనున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయ సంగఠన్ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత, వయస్సు, ప్రాధాన్యతా క్రమం, రిజర్వేషన్లు తదితర నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు నిర్ణీత గడువులోగా తమ పిల్లల ప్రవేశాల కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జవహర్‌నగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ములుగు కేంద్రీయ విద్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 420 హామీలు.. వెయ్యి రోజులైనా అమలు కాలేదు!





-ఆరు గ్యారంటీల వైఫల్యంపై పెద్దపల్లిలో బీఆర్ఎస్ మహా ధర్నా
-100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు
-మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )

ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఆరు గ్యారంటీల వైఫల్యంపై మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు పొందిందని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. “100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. కానీ వెయ్యి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలకు పూర్తి స్థాయిలో అమలు కనిపించడం లేదు. ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతున్నాం” అని ఆయన అన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలుకు మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

**420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన**

మహా ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలులో చోటుచేసుకున్న వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వాస్తవంగా అమలు చేసిన కార్యక్రమాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఈ ఫ్లెక్సీ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి,తీంజ జిల్లా అధ్యక్షుడు కొయ్యడా సతీష్, మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మల్లేశం, దేవయ్య, బోయిని రాజమల్లు, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, యువ నాయకులు సుర శ్యామ్, కౌన్సిలర్ ఓదెలు, సర్పంచులు దీకొండ భూమేష్, బోయిన్ శ్రీనివాస్ లావణ్య,ఓజా సంపత్,గొడుగుల సతీష్, తోగరు శ్రీనివాస్,పాతకుల అనూష అనిల్, మచ్చ అరుణ యాదగిరి, సదాశివ రెడ్డి, అదిగోపుల రాణి మోహన్,తీగల నాగరాజు, ఖమ్మం పల్లి బాపయ్య, చొప్పరి అంజన్న, దీ=వా నాయకులు సలేంద్ర రాములు, తీగల సదయ్య, రాజయ్య, రామ్ రెడ్డి, సంపత్, త్రిపుర దయాకర్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్,ఖాదర్ ఖాన్, మోహన్ రెడ్డి, శీను, చంద్ర మొగిలి, లక్ష్మణ్, మేడకోన శ్రీకాంత్ గౌడ్, నూనేటి కుమార్ యాదవ్, జలపతి, ములుగురి అంజయ్య గౌడ్, ఉప్పల సంపత్ కుమార్, అశోక్,రమణారెడ్డి, రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 2 ( తెలంగాణ పత్రిక)




పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద, పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు, పట్టణ అధ్యక్షులు. బూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో, స్వర్గీయ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, 17వ వర్ధంతి, కాంగ్రెస్ పార్టీ ఘన నివాళు లర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, పేద ప్రజల సంక్షేమం కోసం, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన, గొప్ప మహానీయుడు, రైతులకు ఉచిత కరెంటు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇండ్లు, 108, విద్యా వైద్యం ఉపాధి లాంటి అనేక సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టి, పింఛన్లు, క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు, అందే విధంగా కృషి చేసిన మహనీయుడు, ఈ కార్యక్రమంలో, బీసీ సెల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సయ్యద్ మస్రత్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, అక్బర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాంసాని శ్రీనివాస్, మంతన్ నర్సింగ్, దొడ్డుపల్లి జగదీష్, టి సుభాష్ రావు, సంసిర్ బేగ్, ఇమ్రాన్, తాడూరు శ్రీమాన్, కమల్, పురిల్ల సుధాకర్, తిర్రి రాజేందర్, సల్మాన్, నతట్ల కుమార్, గంగుల వెంకటేశం, కాజా బాషా, క్రాంతి, మార్పాటి రవి, నక్క సతీష్, ముక్కెర రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ లో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఏర్పాటుకు సన్నాహాలు

కామారెడ్డి ,సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ లో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమైనాయి. గత గ్రామ సభలో సర్పంచ్ అయిరేని నర్సయ్య ఈమేరకు ప్రతిపాదనలు జిల్లా జడ్జ్ కు నివేదించగా దోమకొండ లో కోర్టు ఏర్పాటుకు హైకోర్టుకు నివేదించారు. తాజాగా జిల్లా జడ్జ్ కు కోర్టు ఏర్పాటుకు తగిన స్థలము వసతి సౌకర్యాలు, ఇక్కడినుండి కోర్టుకు వచ్చే సివిల్, క్రిమినల్ కేసుల వివరాలను కోరుతూ జిల్లా జడ్జ్ ను ఆదేశించారు. గ్రామ పంచాయితీ రెవెన్యూ మండల స్థాయి అధికారులకు సకల సేకరణ కోర్టు ఫీజు బిలియన్ పై నివేదికను సిద్ధం చేయాలని కోరారు. దీంతో దోమకొండ లో జూనియర్ సివిల్ జె ఎఫ్ సిఎం కోర్టు ఏర్పాటు కు రంగం సిద్ధమైంది. కోర్టు ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు దోమకొండలో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ను మంజూరు చేయడం పట్ల దోమకొండ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దోమకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ నరసయ్య. సింగిల్ విండో చైర్మన్ అనంత రెడ్డి. మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధులు మాట్లాడుతూ పాత తాలూకా. సమితి అయినటువంటి దోమకొండలో కోర్టు ఏర్పాటు కావడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో తాను ఇచ్చిన దరఖాస్తుకు ప్రభుత్వం స్పందించి మంజూరు చేయడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే దోమకొండలో ఫైర్ స్టేషన్. మూడు కోట్లతో అండర్ డ్రైనేజ్. లింకు రోడ్లకు 22 కోట్ల రూపాయలను. ఎమ్మార్వో కార్యాలయానికి రెండున్నర కోట్ల రూపాయలను మంజూరు చేయడం. 75 లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలికి. ఇంచార్జ్ మంత్రి సీతక్కకు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నర్సయ్య కృతజ్ఞతలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే డిగ్రీ కళాశాల. ఎస్ టి ఓ కార్యాలయం. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లను మంజూరు చేయిస్తానన్నారు. సబ్ కోర్టు ఏర్పాటు కోసం పలు భవనాలను ఎంపిక చేయనున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ వివరించారు. విలేకరుల సమావేశంలో కటిక శీను. కూర సంతోష్. సుధాకర్ యాదవ్. మల్లేష్ యాదవ్. ఎల్లయ్య. రమేష్. సంతోష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

-మూతపడుతున్న డిగ్రీ కళాశాలలు
-కాంగ్రెస్ పాలనలోను విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్..డాక్టర్ బాలు

కామారెడ్డి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో విద్యార్థులను వంచించే పాలన కొనసాగుతుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలని కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఫీజు బకాయాలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులే కాకుండా కళాశాలల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులు కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న పూర్తి ఫీజు బకాయిలను చెల్లించాలని లేకపోతే టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతుందని ప్రభుత్వానికి తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలు నియోజకవర్గ కేంద్రాలలో ఉన్న డిగ్రీ కళాశాల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ప్రభుత్వం ఫీజుబకాయలు ఇస్తుందన్న నమ్మకంతో ఉచిత విద్యను అందజేసిన కళాశాలలకు బకాయిలను ప్రభుత్వాలు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఈ విషయాన్ని గమనించి ఫీజుబకాయలను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతే రాజిరెడ్డి,లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్ లు పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలి

-అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలి
-కామారెడ్డి జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి




కామారెడ్డి ,సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్‌లో జూన్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ , జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పురోగతిని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయ రంగానికి మరింతగా రుణాలు అందించాలని, పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేయడంతో పాటు అర్హులైన రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగానికి నిర్దేశించిన రుణ లక్ష్యాలను కూడా నిర్ణీత సమయంలో సాధించాలని సూచించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానాన్ని మరింత పెంచడంతో పాటు మంజూరైన రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని రెవెన్యూ కేంద్రాలను గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలు లేదా బ్యాంకింగ్ కరస్పాండెంట్ పాయింట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖాతాదారుల పునఃకేవైసీ కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ శాశ్వత భవన నిర్మాణానికి కనీసం ఒక ఎకరం స్థలం కేటాయించే అంశంపై సమావేశంలో సానుకూలంగా చర్చించారు. సమావేశంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్, భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ యాక్ట్ 30( ఏ) అమలు

-కామారెడ్డిజిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో పోలీస్ యాక్ట్ 30, 30(ఎ) అమలు కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహించరాదు అనుమతి లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదు ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు తావులేదు ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం.

# కార్యకర్తల సాక్షిగా బయటపడ్డ బీఆర్ఎస్ వర్గపోరు

తెలంగాణ పత్రిక,సెప్టెంబర్ 02 (కల్వకుర్తి ప్రతినిధి):



రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో బుధవారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో హామీలు నెరవేర్చలేదని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి అసెంబ్లీ ఇన్చార్జి రజిని, మాజీ ఇన్చార్జి విజితా రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, కార్యక్రమంలో కార్యకర్తలు ఎవరి నాయకత్వంలో పనిచేస్తున్నామని అయోమయంలో పడ్డారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు కాలేదని విమర్శలకన్నా బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు ప్రచారం చేసుకోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఇదే కార్యక్రమాన్ని కల్వకుర్తిలో కూడా నిర్వహిస్తే బాగుంటుంది నిర్వహించాలని పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనడంతో దానికి ఉప్పల వెంకటేష్ కచ్చితంగా కల్వకుర్తిలో సభను ఏర్పాటు చేస్తామని అన్నారు. సభా ప్రాంగణం నుండి బయటకు వెళ్లిన తర్వాత జైపాల్ యాదవ్ వర్గం, ఉప్పల వెంకటేష్ వర్గం వారు వేరువేరుగా “నాయకత్వం వర్ధిల్లాలి” అని నినాదాలు చేసుకుంటూ బయటికి వెళ్లిపోయారు దీంతో అక్కడున్న కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం.. మగబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణీ

-సమయస్ఫూర్తితో తల్లీబిడ్డను కాపాడిన 108 సిబ్బంది...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 02.

ఆమనగల్‌కు చెందిన యాదమ్మ అనే గర్భిణీ కాన్పు కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా, వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కోటి మెటర్నిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. దీంతో ఆమెను కల్వకుర్తి 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవ వేదనలు తీవ్రమయ్యాయి. పరిస్థితిని గమనించిన 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్, పైలెట్ అశోక్‌లు సమయస్ఫూర్తితో స్పందించారు. అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రసవం నిర్వహించగా యాదమ్మ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా హైదరాబాద్‌లోని కోటి మెటర్నిటీ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆపద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సురక్షితంగా ప్రసవం నిర్వహించిన 108 సిబ్బంది వరప్రసాద్, పైలెట్ అశోక్‌లను గర్భిణీ కుటుంబ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# పగిలిన గాజు సీసాలను తొలగించిన సర్పంచ్



తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 2



దమ్మపేట: మండల కేంద్రంలోని ఎయిర్‌టెల్ టవర్ సమీపం నుంచి మహాలక్ష్మి ఆలయానికి వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వ్యక్తులు గాజు సీసాలను పగలగొట్టి రోడ్డుపై పడేయడంతో ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై చెల్లాచె దురుగా ఉన్న గాజు ముక్కల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందిం చిన సర్పంచ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రోడ్డుపై ఉన్న గాజు ముక్కలతో పాటు చెత్తా_చెదారాన్ని తొలగించేందుకు జేసీబీ సహాయంతో రహదారిని శుభ్రం చేయించారు. అనంతరం పగిలిన గాజు సీసాలను సర్పంచ్ స్వయంగా తొలగించి, పంచాయతీ సిబ్బంది సహాయంతో వాటిని అక్కడి నుంచి తరలించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టి రహదారిని శుభ్రంగా మార్చారు. ప్రజల సమస్యను వెంటనే గుర్తించి స్పందించి రహదారిని శుభ్రం చేయించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు చర్యను స్థానికులు అభినందించారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్ఆర్

-వైఎస్ఆర్ పెట్టిన పథకాలను ప్రతి పక్షాలు సైతం మెచ్చుకున్నాయి.

-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02 రామగుండం :

దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్ యూఐ నాయకుడు మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగిందన్నారు. ఆయన పరిపాలనను ప్రతిపక్ష నాయకులు సైతం మెచ్చుకునే స్థాయిలో వైఎస్ఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన తీసుకున్న ప్రజా అనుకూల నిర్ణయాలు నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే వైఎస్ఆర్ పాలన



లక్ష్యంగా ఉండేదని పేర్కొన్నారు. రామగుండం పట్టణంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక ఖాళీ స్థలాన్ని చూపించాలని నగర మేయర్ మహంకాళి స్వామిని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





-సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ

ధర్మఘంట సెప్టెంబర్ 02 కామారెడ్డి ప్రతినిధి:

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజంపేట మండల జనసేన నాయకులు బద్రి స్వామి ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ కి ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత విజయాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కామారెడ్డిలోని రెయిన్బో బ్లడ్ సెంటర్‌లో బద్రి స్వామి స్వచ్ఛందంగా రక్తదానం చేసి, క్యాన్సర్ బాధితుల కోసం రక్త యూనిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బద్రి స్వామి మాట్లాడుతూ.. పదవుల కోసం కాకుండా పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం పనిచేయాలని, ప్రజాహితం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనసేన కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు కంచర్ల నర్సా గౌడ్, పత్రి శంకర్, ఆశయాల స్వామి, సంగి రవి, మలయాళ ప్రభాకర్‌తో పాటు రాజంపేట మండల నాయకులు కుంబాజి నరేష్, కోతి బాలరాజ్, కొప్పుల రవి, బల్లా రవి, రాజు, సాయిరాజ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పాలన ఎండగడతాం

-బాకీ కార్డుల పంపిణీ, ఫ్లెక్సీల ప్రదర్శనలతో నిరసనల జోరు పెంచిన గులాబీ శ్రేణులు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02 నల్గొండ :

కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 420 హామీలను ఇచ్చి అధికారం చేపట్టాక అమలు చేయకుండా రైతులు, యువత, వృద్ధులను ఇతర అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఇతర అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేసి, ప్రభుత్వ వైఫల్యాలపై తయారు చేసిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల టైం లో ఇచ్చిన అన్ని హామీ లను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించాలని లేని పక్షంలో ప్రజల మద్దతుతో ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కార్యచరణ మేరకు రైతు సదస్సులు, మహిళలు, వికలాంగులతో వంటావార్పు, ఫీజు రియంబర్స్‌మెంట్, మండల జిల్లా స్థాయి ప్రజావాణి వేదికలపై ఫిర్యాదులు, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు



వినతిపత్రాల ప్రక్రియను సక్సెస్ చేస్తామని చెప్పారు. ప్రజలను మభ్యపెట్టే పాలనపై సమర శంఖం పూరిస్తామని చెప్పారు. ప్రధానంగా మిర్యాలగూడలో 420 అడుగుల ఫ్లెక్సీతో పట్టణ బీఆర్ఎస్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీ ఆకట్టుకుంది.

# అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలపై పోలీస్ ప్రత్యేక నిఘా

-అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ అసాంఘిక, కార్యకలాపాలకు పాలుపడితే కఠిన చర్యలు.

-చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారే లక్ష్యంగా 'ఆపరేషన్ చబుత్రా.

-గోదావరిఖని 1 టౌన్, రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02 రామగుండం :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్,ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ చబుత్రా' నిర్వహించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది బైక్‌లపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు,వీధులు, రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న యువకులను అనుమానా స్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో 30 మంది యువకులను,వారి ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వారిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి,కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ..పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్,నైట్ చెకింగ్ నిర్వహించినట్లు ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు,రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.గంజాయి వినియోగం లేదా విక్రయానికి అవకాశం ఉన్న ప్రాంతాలు,బెల్ట్ షాపులు,ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కొంతమందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు,రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రజల భద్రత, సౌకర్యం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని అన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ,ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలు రాత్రి,పగలు అనే తేడా లేకుండా స్వేచ్ఛాయుతమైన, ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా నిరంతరం పెట్రోలింగ్, తనిఖీలు నిర్వహిస్తూ పటిష్టమైన పోలీసింగ్ అందిస్తామని తెలిపారు.యువత అవసరం లేకున్నా అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ ఆపరేషన్ చబుత్రా లో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, రామగుండం ఎస్ఐ సంధ్య,అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి తో పాటు పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

